కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

మంగళవారం 15, జూలై 2025 16 పేజీలు



2 లో..

## రాష్ట్రంలో గత పది ఏళ్ళు బిఆర్ఎస్

# అరాచక పాలన

కొత్త రేషన్ కార్డులు ఇవ్వకపోవడం బాధాకరం

రేషన్ కార్డులు అందజేయడం నిరంతర ప్రక్రియ

కాంగ్రెస్ ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందజేత

ఎస్సీ ఎస్టీ మైనార్టీ, నల్గొండ జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్




జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: రాష్ట్రంలో గత పదేళ్లు బిఆర్ఎస్ అరాచక నిర్వహించడం తోపాటు రేషన్ కార్డులు ,ఉద్యోగాలు ఇవ్వకపోవడం బాధాకరమని ఎస్సీ ఎస్టీ మైనార్టీ నల్గొండ జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరీ లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారుసూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం తిరుమలగిరిలో సోమవారం రోజున నిర్వహించిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం , బహిరంగ సభలో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి తో కలిసి ఉమ్మడి నల్గొండ జిల్లా ఇంచార్జి రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనార్టీ వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు..

## కాలం చెల్లిన సిద్ధాంతాలను వీడి

# ప్రజా జీవనంలో కలవండి

### మావోయిస్టు ఆత్మపరిరక్షణ ప్రజాఫ్రంట్ పేరుతో చర్లలో వెలసిన వాల్ పొస్టర్లు




జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: అడవిలో ఉండి అన్నలు ఏం సాదించేది లేదని కాలం చెల్లిన సిద్ధాంతాలు వీడి జనజీవన స్రవంతిలో కలిపొవాలని మావోయిస్టు ఆత్మపరి రక్షణ ప్రజాప్రంట్ పేరిట చర్లలో వాల్ పోస్టర్లు సోమవారం రాత్రి వెలిసాయి.

## ఐఈడి పేలి ముగ్గురికి గాయాలు



2వ పేజీలో..

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: చత్తీస్‌గఢ్ రాష్ట్రం మద్దేడు పోలీస్ స్టేషన్ పరిధిలోని ధంగోల్ గ్రామానికి చెందిన కొందరు పుట్టకొక్కుల (మష్రూమ్స్) కోసం అటవి ప్రాంతానికి వెళ్లిన క్రమంలో అప్పటికే ఆ ప్రాంతంలో సెర్చ్ ఆపరేషన్ వచ్చే భద్రతా బలగాలను లక్షంగా చేసుకొని మావోయిస్టులు అమర్చిన ఐఈడి బాంబు పేలి ధంగోల్ గ్రామానికి చెందిన కుడియం కవిత కొర్సే సంతోష్ చిదెం కన్నయ్యలకు తీవ్రగాయాలైయ్యాయి.

## గ్రామాలలో సజావుగా

# ప్రభుత్వ పాలన జరగాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ఉపాధి హామీ పనులు, ఇందిరమ్మ ఇండ్లు, వన మహోత్సవంపై మండల అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్





2వ పేజీలో..

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త గ్రామాలలో ప్రభుత్వ పాలన సజావుగా జరగాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ఉపాధి హామీ పనులు, ఇందిరమ్మ ఇండ్లు, వన మహోత్సవం, తదితర అంశాలపై మండల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రతి మండలంలో వన మహోత్సవం కింద నిర్దేశించిన లక్ష్యం మేరకు మొక్కలు నాటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని అన్నారు. మొక్కలు నాటేందుకు ఉపాధి హామీ పనుల కింద గుంతల తవ్వకం పనులు చేపట్టాలని, ఉపాధి హామీ పనుల క్రింద కనీస సరాసరి వేతనం 307 రూపాయలు ఉండే విధంగా చూడాలని కలెక్టర్ తెలిపారు.

## ఐఈడి పేలి ముగ్గురికి గాయాలు

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:**
చత్తీస్‌గఢ్ రాష్ట్రం మద్దేడు పోలీస్ స్టేషన్ పరిధిలోని ధంగోల్ గ్రామానికి చెందిన కొందరు పుట్టకొక్కుల (మష్రూమ్స్) కోసం అటవి ప్రాంతానికి వెళ్లిన క్రమంలో అప్పటికే ఆ ప్రాంతంలో సెర్చ్ ఆపరేషన్ వచ్చే భద్రతా బలగాలను లక్ష్యంగా చేసుకొని మావోయిస్టులు అమర్చిన ఐఈడి బాంబు పేలి ధంగోల్ గ్రామానికి చెందిన కుడియం కవిత కొర్సే సంతోష్ చిదెం కన్నయ్యలకు తీవ్రగాయాలైయ్యాయి. వీరిని హుటాహుటిన బీజాపూర్ జిల్లా వైద్యశాలకు తరలించారు. బర్మర్ తుపాకులు స్వాధీనంబీజాపూర్ జిల్లా జేగురుగొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని టేకల్గూడెమ్ పుల్లంపార డిఆర్జీ సిఆర్పీఎఫ్ 150 బెటాలియన్ సంయుక్తంగా సెర్చ్ ఆపరేషన్ చేపట్టారు. ఈ క్రమంలో మావోయిస్టులు అడవిలో దాచి ఉంచిన నాలుగు బర్మర్




తుపాకులను కనిపెట్టి వాటిని స్వాధీనం చేసుకున్నారు. జిల్లా పోలీసు ఉన్నతాధికారులు వెల్లడించారు.

# కాలం చెల్లిన సిద్ధాంతాలను వీడి ప్రజా జీవనంలో కలవండి

## మావోయిస్టు ఆత్మపరిరక్షణ ప్రజాఫ్రంట్ పేరుతో చర్లలో వెలసిన వాల్ పోస్టర్లు

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** అడవిలో ఉండి అన్నలు ఏం సాదించేది లేదని కాలం చెల్లిన సిద్ధాంతాలు వీడి జనజీవన స్రవంతిలో కలిపోవాలని మావోయిస్టు ఆత్మపరి రక్షణ ప్రజాఫ్రంట్ పేరిట చర్లలో వాల్ పోస్టర్లు సోమవారం రాత్రి వెలిసాయి. సిద్ధాంతాల కోసం అడవి పాలైన అన్నలార్లా, అక్కలార్లా! మీరు నమ్మిన సిద్ధాంతం సామాన్యునికి ఆశాకిరణం ఎన్నడైంది ప్రశ్నించారు మీకు ఎదురైన సవాళ్లు, తద్వారా వచ్చే పరిణామాలు విశ్లేషిస్తే మీకు ఆత్మ సంతృప్తిని మిగిల్చింది ఏమిటని అత్మసంతృప్తి లేని ఆత్మగౌరవంతో ముందుకు పోతున్న మీ 40 ఏండ్లనాటి ఉద్యమ బాట ప్రజాధరణ లేక మోడువారిన బీడు భూమిలాగా అయ్యింది. మావోయిస్టు అగ్ర నాయకుల్లారా ఇకనైనా మీ కాలం చెల్లిన సిద్ధాంతాన్ని వీడి కాలానుగుణంగా మారిన ప్రజల జీవన విధానంలో పాత్రులు కావాలనిఅడవిని వీడి ప్రజల్లోకి రండి ప్రజాస్వామ్య గొంతుక కండి ఆయుధాలు మనకొద్దు ప్రజామోద మార్గమే మనకు ముద్దు అనిఆయుధాలు వదిలేసి జనజీవన స్రవంతిలోకి కలవాలని మీ మేధస్సును ప్రజల అభివృద్ధికి ఉపయోగించాలని చర్ల బస్టాండ్ సెంటర్ జూనియర్ కళాశాల రోడ్ ప్రాంతాలలోమావోయిస్టు ఆత్మపరిరక్షణ ప్రజాఫ్రంట్ తెలంగాణ పేరిట వెలసిన వాల్ పోస్టర్లు కరపత్రాలలో పేర్కొనిఉంది.



## రాష్ట్రంలో గత పది ఏళ్ళు బిఆర్ఎస్ అరాచక పాలన

### కొత్త రేషన్ కార్డులు ఇవ్వకపోవడం బాధాకరం

### రేషన్ కార్డులు అందజేయడం నిరంతర ప్రక్రియ

### కాంగ్రెస్ ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు

### అందజేత : ఎస్సీ ఎస్టీ మైనార్టీ, నల్గొండ జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:రాష్ట్రంలో గత పదేళ్ల బిఆర్ఎస్ అరాచక నిర్వహించడం తోపాటు రేషన్ కార్డులు ,ఉద్యోగాలు ఇవ్వకపోవడం బాధాకరమని ఎస్సీ ఎస్టీ మైనార్టీ నల్గొండ జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారుసూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం తిరుమలగిరిలో సోమవారం రోజున నిర్వహించిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం , బహిరంగ సభలో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి తో కలిసి ఉమ్మడి నల్గొండ జిల్లా ఇంచార్జి రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనార్టీ వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు.. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం తిరుమలగిరిలో నిర్వహిస్తున్న రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనందుకు చాలా సంతోషంగా ఉందని,గత 10 సంవత్సరాల బిఆర్ఎస్ రాచరిక పాలనలో పేదలకు రేషన్ కార్డులను పంపిణీ చేయాలన్న ఆలోచన కూడా పాలకులు చెయ్యలేదని,కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత పేద ప్రజలకు రేషన్ కార్డులను మంజూరు చేయడం జరిగిందని,రేషన్ కార్డుల జారీ అనేది నిరంతర ప్రక్రియ అని ఈ రోజు రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంత పెద్ద ఎత్తున కార్డుల పంపిణీ కార్యక్రమం లో జిల్లా ఇంచార్జి మంత్రిగా పాల్గొనడం నాకు చాలా ఆనందంగా ఉందని,అదే విధంగా బీసీ వర్గాల వారికి మేలు జరిగే విధంగా 42 శాతం రిజర్వేషన్లను రాష్ట్ర ప్రభుత్వం కల్పించడం జరుగుతుందని, ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలియజేస్తున్నామని తెలిపారు.



## వరంగల్‌లో మహిళా డాక్టర్ ఆత్మహత్య కలకలం

*భార్యాభర్తల మధ్య చిచ్చు పెట్టిన ఇన్ స్టాగ్రామ్ రీల్స్*

*తన భర్త వేరొక మహిళతో వివాహేతర సంబంధం కారణమా..*

*ఎంజీఎం ఆస్పత్రి మార్చ్యూరికి డెడ్ బాడీ తరలింపు*

*రీల్స్ చేసే అమ్మాయితో తన భర్త ప్రేమాయణం అని అనుమానం....*

*అనాద లైన చిన్నారులు...*

**హన్మకొండ బ్యూరో, జులై 13 ప్రభాతవార్త**

నేటి తరం మహిళలు ఉన్నత చదువులు చదువు కొని భవిష్యత్తు కు బంగారు బాటు వేసుకుంటున్నారు. తమ కాళ్ళ మీదా స్వయంగా నిలవడుతున్నారు. తమ జీవన ప్రయాణంలో ఏ లాంటి ఆటు పోట్లు వచ్చిన ధైర్యంగా నిలవడుతున్న రోజులు. ముఖ్యంగా ఆర్థిక స్వేచ్ఛ ఎవరిమీద ఆధారపడకుండా జీవనాన్ని సాగిస్తున్నారు. మొదటి నుండి తల్లిదండ్రులు ఆడపిల్లలకు మంచి చదువు మంచి ఉద్యోగం వచ్చేవరకు సపోర్ట్‌గా నిలుస్తున్నారు. రోజులు మారి తరాలు మారిన ఆడపిల్లల ఆత్మహత్యలు ఆగడం లేదు. ప్రతినిత్యం ఏదో కారణం చేత మహిళలు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఆర్థిక స్వేచ్ఛ ఉన్నప్పటికీ ప్రేమ వ్యవహారాలు చిన్న చిన్న గొడవలకు మనస్థాపానికి గురై చనిపోతున్నారు. అదే తరహాలో హనుమకొండ జిల్లా కు చెందిన యువ డాక్టర్ ప్రత్యూష సోమవారం ఉదయం ఆత్మహత్య చేసుకున్న సంఘటన జిల్లాలో కలకలం రేపింది. తన భర్త సైతం డాక్టర్ కావడం అతనికి మరో స్త్రీతో అక్రమ సంబంధం ఉందని అనుమానంతో ఆత్మహత్యకు పాల్పడిందని అనుకుం టున్నారు. ప్రత్యూష తండ్రి మాత్రం తన బిడ్డను అల్లుడు వేధించి కొట్టేవాడని, మరో స్త్రీతో అక్రమ సంబంధం పెట్టుకున్నాడు అని పోలీస్ ఫిర్యాదు పేర్కొన్నాడు. మొత్తానికి ఏది ఏమైనా యువ డాక్టర్ ప్రత్యూష ఆత్మహత్య ఒక ఇద్దరు చిన్నారులను అనాధలుగా చేసింది. డాక్టర్ ఆత్మ హత్య స్థానిక పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## పారదర్శకంగా నల్లాల సర్వే చేపట్టండి

*బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్*

*ఇంజనీరింగ్ రెవెన్యూ అధికారులతో నల్లాల సర్వే నిర్వహణ పై సమావేశం...*

*సర్వే కోసం 11 బృందాలను ఏర్పాటు చేస్తూ ఉత్తర్వుల జారీ*

**వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త**

పారదర్శకంగా నల్లాల సర్వే చేపట్టాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులకు సూచించారు. సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయం లో ఇంజనీరింగ్ రెవెన్యూ అధికారులతో నల్లాల సర్వే నిర్వహణ పై ఏర్పాటు చేసిన సమావేశం లో కమిషనర్ పాల్గొని సమర్థవంతంగా చేపట్టుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ నల్లా లకు సంబంధించి వివిధ సమస్యల పరిష్కారానికి నగరవ్యాప్తంగా ఇప్పటికే సుమారు 70 వేల వరకు నల్లా కనెక్షన్ లు సమసాత్మకంగా ఉన్నట్లు గుర్తించడం జరిగిందని ఇందులో ప్రధానం గా 4 కేటగిరి లకు చెందిన అనధికారిక నల్లా కనెక్షన్ల గుర్తింపు, డబుల్ నల్లాల గుర్తింపు, బల్క్ వాటర్ వినియోగిస్తున్న వారిని గుర్తించడం, పి ఏ ఎన్(పిటిఐ) నంబర్లు లేని నల్లాల గుర్తింపు కు సంబంధించి అసిస్టెంట్ ఇంజనీర్ల ఆధ్వర్యంలో బిల్ కలెక్టర్లు వార్డు ఆఫీసర్లతో 11 బృందాలను ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు కూడా జారీ చేయడం జరిగిందని, ఆయా బృందాల వారి గ్రూప్ లకు చెందిన ఏఈ ల ఆధ్వర్యం లో సర్వే నిర్వహించాల్సి ఉంటుందని ఒక్కో ఏ ఈ సుమారు 2 3 వేల గృహాలను క్షేత్ర స్థాయి లో సమగ్ర నల్లాలకు చెందిన సర్వే చేయాల్సి ఉంటుందని ఈ సర్వే పూర్తయితే నల్లా లకు సంబంధించిన సమస్యలు పరిష్కారం కావడం తో పాటు నల్లా లకు చెందిన గ్రీవెన్స్ ఫిర్యాదుల సంఖ్య గణనీయం గా తగ్గే అవకాశం ఉంటుందని అన్నారు. క్షేత్ర స్థాయి లో వార్డు అధికారులు బిల్ కలెక్టర్లు నిబద్ధతతో సర్వే చేపట్టాలని అనుమానాలు ఉంటే సంబంధిత ఏఈల ద్వారా నివృతి చేసుకుంటూ వాస్తవ సమాచారం నమోదుచేయాలని ఇందుకు సంబంధించిన ప్రోఫార్మా తయారు చేయాలని ఈ సందర్భంగా ఐటి మేనేజర్‌ను కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఎస్ ఈ మహేందర్ పన్నుల అధికారి రామకృష్ణ డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి ఈ ఈ మాధవి లత ఏ ఈ లు వార్డు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### గ్రామాలలో సజావుగా

# ప్రభుత్వ పాలన జరగాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఉపాధి హామీ పనులు, ఇందిరమ్మ ఇండ్లు, వన మహోత్సవంపై మండల అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త**

గ్రామాలలో ప్రభుత్వ పాలన సజావుగా జరగాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ఉపాధి హామీ పనులు, ఇందిరమ్మ ఇండ్లు, వన మహోత్సవం, తదితర అంశాలపై మండల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రతి మండలంలో వన మహోత్సవం కింద నిర్దేశించిన లక్ష్యం మేరకు మొక్కలు నాటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని అన్నారు. మొక్కలు నాటేందుకు ఉపాధి హామీ పనుల కింద గుంతల తవ్వకం పనులు చేపట్టాలని, ఉపాధి హామీ పనుల క్రింద కనీస సరాసరి వేతనం 307 రూపాయలు ఉండే విధంగా చూడాలని కలెక్టర్ తెలిపారు. అవెన్యూ ప్లాంటేషన్ క్రింద తప్పనిసరిగా ఎత్తైన మొక్కలు మాత్రమే నాటాలని , మన నర్సరీలో లభించని పక్షంలో బయట నుంచి తెప్పించాలని అన్నారు. నాటిన మొక్కల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్ లైన్‌లో అప్ డేట్ చేయాలని అన్నారు. జూలై చివరి నాటికి మొక్కలు నాటే ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు. ఉపాధి హామీ క్రింద మంజూరైన పనులు గ్రౌండ్ చేసి పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతి మండలంలో కనీసం 20 ఎకరాలను ఎంపిక చేసి కమ్యూనిటీ ప్లాంటేషన్ చేపట్టాలని అన్నారు. ప్రతి గ్రామంలో కనీసం 5 చోట్ల సామాజిక ఇక్కడ గుంతల తవ్వకం చేపట్టాలని, వారం రోజులలో ఈ పనులను ప్రారంభించాలని కలెక్టర్ ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి ఆవాస్ యోజన తో లింక్ చేస్తుందని, దీనికి సంబంధించిన యాప్ లో సర్వే పనులు మరో 70 గ్రామాలలో పెండింగ్ ఉన్నాయని, ఈ గ్రామాలలో గ్రౌండింగ్ చేసిన ఇందిరమ్మ ఇండ్లను సెంట్రల్ యాప్ లో పంచాయతీ కార్యదర్శులు నమోదు చేయాలని, కేంద్ర ప్రభుత్వం విడుదల చేసే ఆర్థిక సహాయం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఉపయోగించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. సీజనల్ వ్యాధుల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని, గ్రామాలలో ఎక్కడ నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, నీరు నిల్వ ఉండే ప్రదేశాల్లో దోమల వ్యాప్తి జర్గకుండా పెద్ద ఎత్తున ఆయిల్ బాల్స్ వేయాలని కలెక్టర్ తెలిపారు. గ్రామాలలో రోడ్లపై చెత్త ప్లాస్టిక్ ఉండకుండా ఎప్పటికప్పుడు పారిశుధ్య చర్యలు పకడ్బందీగా తీసుకోవాలని అన్నారు. మండలంలో ఉన్న సంక్షేమ హాస్టల్స్ లో పారిశుధ్య నిర్వహణ, త్రాగునీటి సరఫరా పరిశీలించాలని అన్నారు. ఫ్రై డే డ్రై డే కార్యక్రమం పక్కాగా అమలు చేయాలని, ప్రజలకు పూర్తి స్థాయిలో సీజనల్ వ్యాధులను నియంత్రణ పై అవగాహన కల్పించాలని అన్నారు. గ్రామాల్లో ఉన్న మల్టీ పర్పస్ వర్కర్లకు మనమే ప్రీమియం చెల్లించి పీఎం సురక్ష బీమా యోజన, పీఎం జేజేవై క్రింద బీమా తీసుకోవాలని, ఉపాధి హామీ కూలీలకు కూడా బీమా ఉండేలా చూడాలని అన్నారు. పంచాయతీ కార్యద ర్శుల క్షేత్రస్థాయిలో ఎక్కడా అవినీతికి ఆస్కారం ఉండకుండా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం. కాళిందిని, పీడీ హౌసింగ్ రాజేశ్వర్ రావు, జడ్పీ సీఈఓ నరేందర్, జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, ఎంపిడిఓలు, మండల పంచాయతీ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 17న జరుగనున్న సిపిఐ జిల్లా 4వ మహాసభలను జయప్రదం చేయండి

### ◆సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం

పెద్దపల్లి, ప్రభాతవార్త:

ఈ నెల 17వ తేదీన పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఎస్ఎస్ గార్డెన్‌లో జరిగే సిపిఐ జిల్లా 4వ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం పార్టీ కార్యకర్తలకు, నాయకులకు, కార్మికులకు, కర్షకులకు పిలుపునిచ్చారు.సోమవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఎస్ఎస్ గార్డెన్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మహాసభల్లో ముఖ్య అతిథులుగా కొత్తగూడెం శాసనసభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేణు శంకర్, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సీతారామయ్య హాజరవుతారని తెలిపారు. భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి వంద సంవత్సరాలు అవుతున్న సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా సిపిఐ పార్టీ శత జయంతి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నటువంటి సందర్భంగా ఈ జిల్లాలో నాలుగో మహాసభలు జరపడం చాలా ఆనందదాయకం అన్నారు. కమ్యూనిస్టు పార్టీ



పేదల పక్షాన కష్టజీవుల పక్షాన కార్మిక వర్గ పక్షాన అనునిత్యం ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న పార్టీ అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గోవర్ధన్, కె.కనకరాజు, సిపిఐ మండల కార్యదర్శి పూసాల రమేష్, పట్టణ కార్యదర్శి కళ్లెపెల్లి నవీన్, ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు మార్కాపూరి సూర్య, పెరక రాయమల్లు, బొంకురి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన ఇద్దరికి మూడు రోజుల జైలు శిక్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:

గత కొంత కాలంగా నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన 9 మందిని గోదావరిఖని సెకండ్ అడిషనల్ మేజిస్ట్రేట్ దుర్వ వెంకటేష్ ముందు హాజరు పరిచినట్లు రామగుండం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ బి.రాజేశ్వర్ రావు తెలిపారు. మొత్తం 17వేల రూపాయల జరిమానా విధించారని పేర్కొన్నారు. ఇద్దరు వ్యక్తులు రెండవ సారి పట్టుబడగా వారికి 3 రోజుల జైలు శిక్ష విధించారని తెలిపారు. దీంతో వారిని కరీంనగర్ జైలుకు తరలించినట్లు తెలిపారు. మద్యం తాగి వాహనం నడపరాదని, ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, ఫోర్ వీలర్‌లో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని, ట్రాఫిక్ రూల్స్ పాటించాలని సూచించారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో జనరల్ స్థానాల్లో వారే పోటీ చేసేలా అవకాశం కల్పించాలి

### మాజీ ప్రజాప్రతినిధులు శ్రీనివాస్ రావు, కిషన్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త;

స్థానిక సంస్థల ఎన్నికల్లో జనరల్ కేటగిరికి కేటాయించిన స్థానాల్లో కేవలం జనరల్ అభ్యర్థులే పోటీ చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ధర్మపురి సింగిల్ విండో మాజీ చైర్మన్ కటారి శ్రీనివాస్ రావు, జగిత్యాల జిల్లా సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డిలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి విజ్ఞప్తి చేశారు.రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించడాన్ని స్వాగతిస్తున్నామని చెబుతూ ఈ విషయంలో ఆర్డినేన్స్ తీసుకురావడానికి చేస్తున్న చర్యలను వారు అభినందించారు.సోమవారం శ్రీనివాస్ రావు, కిషన్ రెడ్డి లు మాట్లాడుతూ... జనరల్ కు కేటాయించిన సర్పంచ్, ఎంపిటిసి, జెడ్పిటిసి, కౌన్సిలర్, కార్పొరేటర్ స్థానాల్లో జనరల్ అభ్యర్థులే పోటీ చేసేలా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం చేసే ఆర్డినేన్స్ లో జనరల్ అభ్యర్థులకు కూడా ఆర్డినేన్స్ లో పొందుపర్చాలని సీఎం ను కోరారు.ఎస్సీ, ఎస్టీ, బీసీ లకు కేటాయించిన స్థానాల్లో ఆ



సామాజిక వర్గం అభ్యర్థులు కాకుండా వేరే పంచాయతీ రాజ్ చట్టంలో పొందుపర్చగా ఇప్పుడు ప్రభుత్వం ఆర్డినేన్స్ తేనుండగా జనరల్ స్థానాల్లో వేరే సామాజిక వర్గాలు పోటీ చేయకుండా వారే పోటీ చేయడానికి అవకాశం కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని శ్రీనివాస్ రావు, కిషన్ రెడ్డిలు కోరారు. బీసీలకు 42 శాతం కోసం రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం దేశంలోనే చారిత్రాత్మకమనిఎస్సీ, ఎస్టీ, బీసీలకు మేము వ్యతిరేకంకాదని చెబుతూ మా అభ్యర్థనను పరిగణలోకి తీసుకోవాలని వారు సీఎంను అభ్యర్థించారు.

## ప్రాణం తీసిన చేపల వేట

గంగాధర,ప్రభాత వార్త:

రామడుగు గ్రామానికి చెందిన మహమ్మద్ ఇర్ఫాన్ (28)అనే వ్యక్తి ఆదివారం రోజున సాయంత్రం సమయంలో గంగాధర మండలం కొండన్నపల్లి గ్రామ శివారులో ఉన్న వరద కాలువలో చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు కాలు జారి కాలువలో పడగా ఈత రాకపోవడం వలన నీటిలో మునిగి చనిపోవడం జరిగింది.అతని సోదరుడు ఇమ్రాన్ ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు గంగాధర ఎస్ ఐ.బీ వంశీ క్రిష్ణ తెలిపారు.

## ఆర్టీసీ బస్ డ్రైవర్ పై దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు

మల్యాల, ప్రభాతవార్త:

పెగడపల్లి నుండి జగిత్యాలకు వెళ్తున్న ఆర్టీసీ బస్సు ను సోమవారం ఉదయం మార్గమధ్యంలోని మల్యాల అంగడి బజార్ వద్ద ఆపి , బస్సు ఎందుకు ఆపడం లేదని గొడవపడి నానా బూతులు తిట్టి చేతులతో కొట్టినట్లు ఆర్టీసీ బస్ డ్రైవర్ పంతం రవీందర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు, లంబడి పెల్లి గ్రామానికి చెందిన ఎనుగందుల దిలీప్ అనే వ్యక్తి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మల్యాల ఎస్ఐ నరేష్ కుమార్ తెలిపారు.

## బహుజనగణమన పుస్తక ఆవిష్కరణ

ముత్తారం, ప్రభాతవార్త.



గౌరీ శంకర్ రచించి బహుజగణమన పుస్తకాన్ని ముత్తారం మండలం మచ్చుపేట గ్రామంలోని బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద బిఆర్ఎస్ ముత్తారం మండల నాయకులు ఆవిష్కరించారు. ముందుగా బిఆర్.అంబేద్కర్ విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా బిసి నినాదంతో మోసం చేస్తుందని ఆరోపిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలపై గౌరీ శంకర్ ఈ పుస్తకాన్ని రచించారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి, మాజీ ఎంపిపి అత్తె చంద్రమౌళి, మాజీ పిఎసిఎస్ చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, మాజీ సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు నూనె కుమార్ తదితరులున్నారు.

## ఉచిత శిక్షణకు తరలిన నిరుద్యోగ యువత

గోదావరిఖని, ప్రభాతవార్త:



సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతీ, యువకులకు ఉపాధి కల్పనలో భాగంగా ఇచ్చే రెండు నెలల శిక్షణకై సిరిసిల్లకు బయలు దేరి వెళ్లారు. ప్రత్యేక బస్సులు తరలి వెళ్తుండగా సింగరేణి ఆర్జీ 1 జిఎం డి.లలిత్ కుమార్ స్థానిక జివిటిసి వద్ద జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ హైదరాబాద్ జిఎంఆర్ వరలక్ష్మి ్మ ఫౌండేషన్ ద్వారా పురుషులకు ఎలక్ట్రానిక్ హౌస్ వైరింగ్‌లో, మహిళలకు హోం హెల్త్ ఎయిడ్‌లో 2 నెలల ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు, ఈ శిక్షణకు రిజిస్ట్రేషన్ చేసుకొని 30 మంది ఎంపికయ్యారని తెలిపారు. వీరికి శిక్షణతోపాటు భోజనం, హాస్టల్ సదుపాయం కల్పించడం జరుగుతుందని తెలిపారు. వీరికి భవిష్యత్తులో ఎక్కడెనా స్వయం ఉపాధి పొందుటకు అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటూజిఎం ఆంజనేయ ప్రసాద్, జివిటిసి మేనేజర్ డినేల్ కుమార్, అసిస్టెంట్ అధికారి మధుకర్ రెడ్డి, వేణుగోపాల్, బి.కృష్ణ మురళీ, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## అక్రమంగా మట్టి తరలిస్తున్న టిప్పర్లను సీజ్ చేసిన అధికారులు

### అనుమతి లేకుండా మట్టి రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్న అధికారులు

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:

వేములవాడ మండలంలోని అనుపురం, కొడుముంజ గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల పేరుతో అక్రమంగా మట్టి తీస్తు టిప్పర్లు, జెసిబిలను అధికారులు పట్టుకొని సీజ్ చేశారు పాత కోడుముంజ గ్రామ శివారులో ఆదివారం పలు జెసిబిలు టిప్పర్ల తో మట్టి తీస్తున్నారని సమాచారంతో అక్కడికి వెళ్లి మూడు టిప్పర్లను, హిటాచిని సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఆర్డిఓ రాధాబాయి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, వేములవాడ ప్రాంతంలో మట్టి గాని, ఇసుక గాని తీయడానికి ఎలాంటి అనుమతులు లేవని, ఇందిరమ్మ ఇళ్ల పేరిట ఇసుకను తరలిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఇందిరమ్మ ఇళ్లకు కూడా ఏలాంటి అనుమతులు ఇవ్వడం లేదని తెలిపారు.

## ప్రజలను ఇబ్బందులు పెడుతున్న ఆర్‌టిఏ అధికారులు

### చిన్నచిన్న కారణాలు చూపి పనుల పెండింగ్

### బిజెపి జిల్లా అధికార ప్రతినిధి వెళ్ళంపల్లి శ్రీనివాసరావు

పెద్దపల్లి, ప్రభాతవార్త:

ఆర్‌టిఏ ఏజంట్లు ఉన్నప్పుడు ఒకలా... ఇప్పుడు మరొకలా వ్యవహరిస్తూ ఆర్‌టిఏ సేవల కోసం వచ్చే ప్రజలను అధికారులు తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని భారతీయ జనతా పార్టీ మాజీ జిల్లా అధికార ప్రతినిధి వెళ్ళంపల్లి శ్రీనివాసరావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం విలేకరులతో ఆయన మాట్లాడూతూ, తనకు చెందిన వాహనాన్ని ఇతరులకు



విక్రయించగా, పేరు మార్పిడి కోసం దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపిన ఆయన చిన్నచిన్న కారణాలు చెప్పి కార్యాలయం చుట్టూ తిప్పించుకుంటారరన్నారు. గతంలో ఆర్‌టిఏ ఏజెంటు ద్వారా ఇలాంటి పని కోసం వెళ్ళగా క్షణాల్లో మార్పిడి జరిగిందని, ప్రస్తుతం ఆర్‌టిఏ ఏజెంట్లను కార్యాలయంలోకి అనుమతించకపోవడం వల్ల వారి ఆదాయ మార్గాలు మూసుకుపోయాయని, దీంతో ప్రజలపై కక్ష ్యసాధింపు చర్యలకు దిగుతున్నారని ఆరోపించారు. ఉన్నతాధికారులు స్పందించి ఈ విషయమై చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఎస్ఐ కి సిసి కెమెరా వితరణ

### – ఓ కాంగ్రెస్ యువ నాయకుని దాతృత్వం

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలం లస్మక్కపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువ నాయకుడు మద్దుల ప్రశాంత్ పటేల్ తన మండలంలో నేరాల నియంత్రణకు సోమవారం స్థానిక ఎస్ఐ ఆవుల తిరుపతికి సోలార్ సిసి కెమెరా అందజేసి తన దాతృత్వాన్ని చాటుకున్నాడు. ఈ సందర్భంగా ప్రశాంత్ మాట్లాడుతూ గ్రామ గ్రామాన ఆకస్మాత్తుగా ప్రమాదాలు, వివాదాలు, దొంగతనాలు, దాడుల జరిగిన సమయంలో నిందితులను గుర్తించేందుకు ఈ నిఘా నేత్రాలు ప్రజలకు రక్షక కవచాలుగా ఉండి పోలీసులకు నేర పరిశోధనలో సహకరిస్తాయని, దీంతో బాధితులకు న్యాయం జరుగుతుందని వివరించాడు. కాగా ఎస్ఐ తిరుపతి ప్రశాంత్ దాతృత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# కేంద్రమంత్రి బండి సంజయ్ గారి సేవలు అభినందనీయం

### పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు బోయిని పెల్లి ఆనంద్ రావు



**భీమారం, ప్రభాతవార్త :** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తన జన్మదిన సందర్భంగా కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువు విద్యార్థులకు సిఎస్ఆర్ నిధుల నుండి దాదాపు 20వేల సైకిల పంపిణీ కార్యక్రమం చేపట్టడం అభినందనీయం అని పిఆర్టియు టిఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు బోయినపల్లి ఆనందరావు అన్నారు. భీమారం మండలంలో పి ఆర్ టి యు టి ఎస్ సభ్యత నమోదులో భాగంగా సోమవారం రోజున రంగాపూర్, భీమారం, మన్నె గూడెం, దేశాయిపేట, గోవిందారం, మోతుకురావుపేట్, వెంకటరావుపేట్, రాజలింగంపేట్ పాఠశాలలో సభ్యత నమోదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రమంత్రి సంజయ్ గారు దాదాపు జగిత్యాల జిల్లా లోని మేడిపల్లి, భీమారం, కథలాపూర్, మల్యాల, కొడిమ్యాల మండలాలలో పదవ తరగతి విద్యార్థులకు 1800 సైకిల్ పంపిణీ చేయడం పేద విద్యార్థుల పట్ల వారికున్న ప్రేమను చాటుకున్నారని, వారు గతంలో ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థి కాబట్టి వారికి ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల యొక్క కష్టసుఖాలు తెలిసినవారు కాబట్టి ఈ కార్యక్రమాన్ని చేపట్టారని అన్నారు. త్వరలోనే నర్సరీ నుండి ఏడవ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు మోడీ కిట్లను పంపిణీ చేసే కార్యక్రమం కూడా ఏర్పాటు చేసినందుకు వారికి విద్యార్థుల, ఉపాధ్యాయుల తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. కేంద్ర మంత్రి గతంలో కొన్ని పాఠశాలలకు డ్యూయల్ డెస్క్ లు కూడా పంపిణీ చేయడం జరిగిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు టి ఎస్ భీమారం మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గంగాధర్, ప్రవీణ్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రాకేష్, రాష్ట్ర కార్యదర్శులు రాజేందర్ రావు, శ్రీనివాస్ నాయకులు ప్రశాంత్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సీజనలు వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### డాక్టర్ సమీనా



**కోరుట్ల రూరల్ : ప్రభాత వార్త :** మండలంలోని అయిలాపూర్ గ్రామంలో సోమవారం గ్రామపంచాయితీ ఆధ్వర్యంలో డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సమీనా మాట్లాడుతూ ఇంటి పరిసరాలలో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. డెంగ్యూ, టైఫాయిడ్, మలేరియా ఇతర సీజనలు వ్యాదులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో పంచాయతి కార్యదర్శి నవీన్, ఆశ వర్కర్ లు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన పాఠశాలలో ప్రవేశాలకై సర్వే

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :**



కోరుట్ల పట్టణంలో ని మాదాపూర్ కాలనిలో నూతనంగా ఏర్పటైన ప్రాథమిక పాఠశాల లో ప్రవేశాలకై ఈ రోజు విద్యాశాఖ సిబ్బంది స్థానిక మాజీ కౌన్సిలర్, మునిసిపల్ రిసోర్స్ పర్సన్, అంగన్ వాడి టీచర్, పేరెంట్స్ కమిటీ సభ్యులు మాదాపూర్ కాలనీ నందు సర్వే నిర్వహించారు. ఈ సర్వే లో 30 మంది విద్యార్థులను గుర్తించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మోర్తాడ్ లక్ష్మి నారాయణ, ఆర్పీ ఇర్ఫాన బేగం, అంగన్ వాడి టీచర్ అనసూయ, పేరెంట్స్ కమిటీ సభ్యులు షేక్ అజర్, రిహాన బేగం,సి.ఆర్.పి లు టి.సత్యనారాయణ రావు, దేవేందర్, పి.గంగాధర్, మాన్విత,జ్యోతి లు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం

**కోరుట్ల, ప్రభాతవార్త :** కోరుట్ల లోని భగవతి విద్యాలయంలో (1989 1996) చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కోరుట్లలోని ఐలాపూర్ రోడ్ లో గల సీఎల్ఐ ఫంక్షన్ హాల్లో సోమవారం జరిగింది. చిన్న నాటి స్నేహితులు ఒకే చోటా ఆనందంగా గడిపారు. ఆ సమయంలో విద్యాబుద్ధులు నేర్పిన హెచ్.ఎం. దాసరి నాగభూషణం, టీచర్స్ శేఖర్, శంకర్, గీతాలను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కుసుమ శ్రీనివాస్, రమేష్, రాజు, ప్రదీప్, రవీందర్, గంగాధర్, ప్రవీణ్, నరేష్, లిబ్రది, మొగిలి శ్రీను,నిర్మల, షణ్ముఖి, మంజు, సుజాత,మాధవి, శారద, లత పాల్గొన్నారు.

## ..మేడిపల్లి మండలానికి నూతనంగా వచ్చిన ఎస్సై మాడ శ్రీధర్ కు సన్మానం

**మేడిపల్లి, ప్రభాతవార్త :**



మేడిపల్లి మండలనికి నూతన ఎస్సై గా వచ్చిన ఎం. శ్రీధర్ రెడ్డి ఉమ్మడి మేడిపల్లి మండల యూత్ అధ్యక్షుడు ఉమ్మడి రవి మర్యాద పూర్వకంగా కలసి శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సాయిని గంగారెడ్డి, ఎండీ ఫిరోజ్, మ్యాకల రాజు, మధుకర్ ,రాజేందర్, కార్తిక్, ఎండీ కబీర్,ఎండీ రిహు,పాల్గొన్నారు...

## లోక కళ్యాణార్థమై చండి కుబేర యాగం

**కోరుట్ల టౌన్, ప్రభాత వార్త :**



మన దేశం, రాష్ట్రం సుభిక్షంగా పాడి పంటలతో అలరారుతూ ప్రజలు అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని సోమవారం నుండి వరకు హైదరాబాద్ కాచిగూడ తుల్జా భవన్ లో చండి కుబేర పాశుపత మహా యాగం దూప దీప నైవేద్య అర్చక సంఘ రాష్ట్ర అధ్యక్షులు దౌలతాబాద్ వాసుదేవ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించ బడుతుందని డీడీఎన్ జిల్లా అధ్యక్షులు ఒరుగంటి మాధవా చారి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ యాగం తెలంగాణ రాష్ట్ర సర్వతో ముఖాభి వృద్ధి మరియు భారత దేశం లో ఉన్న ప్రజలు సుఖ సంతోషాలతో పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని అదేవిధంగా మన హిందూ సనాతన సాంప్రదాయాలు అందరికి తెలిసేలా మన దేవాలయాలు కాపాడబడేలా అలాగే రాష్ట్ర ప్రభుత్వం లో ఉన్న నాయకులు అందరు కూడా ఆయురారోగ్యాలతో ఉండాలనే ఉద్దేశ్యంతో ఈ యాగ క్రతువు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ మహత్ కార్యానికి డీడీఎన్ అర్చకులు, ప్రజలు అందరు పాల్గొని అమ్మ వారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమం లో డీడీఎన్, అర్చకులు పాల్గొన్నారు.




## ఎమ్మెల్సీ కవితపై తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలు సరికాదు

**భీమారం, ప్రభాతవార్త :**



బీసీల రిజర్వేషన్ల కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై చింతపండు నవీన్ అలియాస్ (తీన్మార్ మల్లన్న) చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని ..అంబేద్కర్ సంఘం జిల్లా కన్వీనర్ బంగారు దీపక్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు కామారెడ్డిలో కాంగ్రెస్ పార్టీ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని ఇచ్చిన హామీని నెరవేర్చడం కోసం కల్వకుంట్ల కవిత తెలంగాణలోని జిల్లాలలో బీసీసదస్సులు, ధర్నాలు, దీక్షలు చేపడుతూ, ఢిల్లీలో కూడా మీడియా సమావేశం ఏర్పాటు చేసి కాంగ్రెస్ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చినా సందర్భంగానే రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్ సమావేశంలో 42 శాతం రిజర్వేషన్ లకు కట్టుబడి ఉన్నాం అని చెప్పి ఆర్డినెన్స్ కు ఆమోదం తెలిపారన్నారు. ఈ సందర్భంగా జాగృతి ఆధ్వర్యంలో సంబరాలు చేసుకుంటే ఆ సంబరాలను పురస్కరించుకొని తీన్మార్ మల్లన్న ఎమ్మెల్సీగా, ఒక జర్నలిస్టుగా ఉంటూ ఎమ్మెల్సీ కవితపై అనుచిత వ్యాఖ్యలు చేసి మహిళలను కించపరిచే విధంగా మాట్లాడినందుకు ఎమ్మెల్సీ కవిత, తెలంగాణ మహిళ లోకానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

## కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్న చేరికలు

### మేడిపల్లి మండలం కొండాపూర్ గ్రామం నుండి భారీ ఎత్తున చేరికలు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**మేడిపల్లి, ప్రభాతవార్త :** మేడిపల్లి మండలంలోని కొండాపూర్ గ్రామానికి చెందిన తాజా మాజీ ఉప సర్పంచ్ జెంగిలి విజయ నరేష్ లు ఇతర ముఖ్య నాయకులు కాంగ్రెస్ పార్టీలో సోమవారం చేరారు. వారికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి పేద ప్రజల సంక్షేమం కోసం ఎంతగానో కృషి చేస్తుందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ కాంగ్రెస్ పార్టీ ప్రజల మన్నన పొందుతుందన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించిన ప్రతి కార్యకర్త, నాయకులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## కోరుట్ల ఎస్ ఐ చిరంజీవికి ఘనంగా సన్మానం

**కోరుట్ల, ప్రభాతవార్త :**

కోరుట్ల నూతన ఎస్ ఐ చిరంజీవి ఇటీవల బాధ్యతలు తీసుకోగా ఆయనను తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో, మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా యువతను ప్రజలను సమన్వయం చేయాలని, ఈమధ్య కోరుట్లలో క్రైం పెరగడం వల్ల ప్రజల్లో భయాందోళ నలు పెరుగుతున్నాయన్నారు. కోరుట్ల పట్టణం ప్రశాంత వాతావరణంలో నిండేలా చర్యలు తీసుకోవాలని ఎస్సైని కోరారు. అనంతరం ఎస్ఐ ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ జిల్లా ఉపాధ్యక్షుడు బండారి శంకర్, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఎలిశెట్టి గంగారెడ్డి,జిల్లా సలహాదారు వెంకటేశ్వరరావు, నియోజకవర్గ అధ్యక్షులు సుతారి రాజేందర్, డివిజన్ నాయకులు పాతర్ల నర్సయ్య, లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు..



# ప్రభుత్వ పాఠశాలలలో మౌళిక వసతులు కల్పించాలి

### -పెండింగ్ డిఎ లను విడుదల చేసి, పిఆర్సిని వెంటనే ప్రకటించాలి
### -టి.పి.టి.యఫ్.డిమాండ్

బీర్పూర్-ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలో తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ సభ్యత నమోదు కార్యక్రమం లో భాగంగా సోమవారం రోజు మండలంలోని పలు పాఠశాలలను సందర్శిస్తూ, సమస్యలను అడిగి తెలుసుకున్నట్టు జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్ల గోవర్ధన్ తెలిపారు. ఈ సందర్భంగా గోవర్ధన్ మాట్లాడుతూ ఇటీవల ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సంఖ్య పెరగడం మంచి పరిణామం అని దానికి తగ్గట్టు గా మౌళిక వసతులు కల్పించాలని, అవసరమైన చోట విద్యార్థులు ఉపాధ్యాయ నిష్పత్తి కి అనుగుణంగా ఉపాధ్యాయులను నియమించాలని, ఉద్యోగ ఉపాధ్యాయులకు పెండింగ్ లో ఉన్న డి.ఏ లను విడుదల చేస్తూ, పి.ఆర్.సి.ని వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని ప్రతి ప్రాథమిక పాఠశాలకు,తరగతికి ఒక ఉపాధ్యాయుని నియమించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అన్ని ప్రాథమిక పాఠశాలలకు పి.ఎస్. హెచ్.ఎం. పోస్టులను మంజూరు చేసి, డీఈడీతో పాటు బీఈడీ అర్హత కలిగిన ఎస్జీటీ ఉపాధ్యాయులకు కూడా పదోన్నతులు కల్పించాలని కోరారు. ఆర్థిక శాఖ వద్ద పెండింగ్లో ఉన్న అన్ని బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎస్ విధానం రద్దు చేసి వెంటనే ఓ పి ఎస్ ను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. మాడల్ స్కూల్ ఉపాధ్యాయులకు. 010 ద్వారా వేతనాలు చెల్లించాలి. కేజీబీవీ మరియు యూఆర్ఎస్ ఉపాధ్యాయులు మరియు సిబ్బందికి కనీసం మూలవేతనం చెల్లించాలని, మహిళా ఉపాధ్యాయుల మాదిరిగా 27 సెలవులు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమగ్ర శిక్ష అభియాన్ లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను అందరిని రెగ్యులర్ చేసి అందరికీ మినిమం టైం స్కేల్స్ ను వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఎయిడెడ్ పాఠశాల లను స్వాధీనం చేసుకొని జీరో వన్ జీరో ద్వారా వేతనాలు చెల్లించాలని కోరారు. 317 జీవోలో స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులకు మరియు పెండింగ్ లో ఉన్న స్పౌజ్ కేటగిరి ఉపాధ్యాయులకు వెంటనే న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు గొడుగు రఘుపతి యాదవ్, మండల బాధ్యులు గొడుగు మధుసూదన్, కడారి ప్రకాష్, అర్మూర్ భీమారాజాం, మేరుగు విగ్నేష్ తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త



## ఎంపీ మల్లు రవికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు, పిసీసీ క్రమశిక్షణ కమిటీ ఛైర్మెన్ డా. మల్లు రవి పుట్టిన రోజు సందర్భంగా వారిని వారి నివాసంలో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ వెంట నాయకులు అడువల లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

## తీన్మార్ మల్లన్న పై రూరల్ పోలీస్ స్టేషన్లో టిఆర్ఎస్ నాయకుల ఫిర్యాదు

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ అర్బన్ పోలీస్ స్టేషన్ లలో బిఆర్ఎస్ నాయకులు జగిత్యాల జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ ఆధ్వర్యంలో కల్వకుంట్ల కవితక్క పై తీన్మార్ మల్లన్న అనుచిత వాక్యాలు చేసిన సందర్భంగా వారిపై చర్యలు తీసుకోవాలని పిర్యాదు చేశారు ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ నాయకులు మాట్లాడుతూతీన్మార్ మల్లన్న ఎమ్మెల్సీ కవిత మీద అనుచిత వాక్యాలను తీవ్రంగా ఖండించారుమల్లన్న వ్యాఖ్యలు మహిళ సమాజాన్ని కించపరిచే విధంగా ఉన్నాయని తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు కాపాడిన కల్వకుంట్ల కవితక్క బిసి ల కోసం పోరాటం చేస్తే ఒక బీసీ బిడ్డ వి అయి ఉండి ఇలాంటి నీచపు వ్యాకాలు చేయడం యావత్ మహిళా సమాజాన్ని అవమానించినట్లే అని అన్నారుఎమ్మెల్సీగా కొనసాగే నైతిక హక్కు తీన్మార్ మల్లన్న కు లేదు అని తీన్మార్ మల్లన్న ను శాసనమండలి సభ్యత్వాన్ని తొలగించి ప్రభుత్వం వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని అన్నారు నిరసన తెలపడానికి వచ్చింది బీసీ బిడ్డలే అని తెలిసి కూడా వాళ్ళ మీద దాడులు చేయించడం అంటేనే బీసీ సమాజానికి నీవు ఏమి సందేశం ఇస్తున్నావో అర్థం అవుతుంది అని ఇలాంటి క్రిమినల్ అలోచన కలిగిన తీన్మార్ మల్లన్న బీసీలకు ఏం న్యాయం చేయగలడు అని ప్రశ్నించారుమహిళల మీద గౌరవం లేని మల్లన్న పై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారుఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పాక్స్ చైర్మన్లుమాజీ ఏఎంసి చైర్మన్లు మాజీ కౌన్సిలర్ లు మాజీ సర్పంచ్ లు ఎంపిటీసీ లు మాజీ ప్రజా ప్రతినిధులు బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## స్వీయ పరీక్షా పత్రం

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:



శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో శ్రీ సాయి జ్ఞాన యజ్ఞం ట్రస్ట్ విజయవాడ వారి ఆధ్వర్యం లో శ్రీ తిరు సాయి రచించిన ఖి నాలో మహా భారతం పుస్తకం తో పాటు స్వీయ పరీక్షా పత్రం మన సంస్కృతి పట్ల, మన భారతీయ ఇతిహాసమైన మహాభారతం పట్ల మన ముఖ్యంగా మన భారతీయ సంస్కృతికి ప్రతిరూపాలైన భారత, భాగవత రామాయణాలు ప్రతి ఒక్కరు తప్పక చదవాలి, అందుకే ప్రతి ఒక్కరు చదివేందుకు వీలుగా ఈ మహాభారత గ్రంథాన్ని సోమవారం నాడు ఉచితంగా అందించారు అందులో జ్ఞానాన్ని పరీక్షి ంచుకొనే స్వీయ పత్రాని నేడు మన దేవాలయములో అవిష్కరించడం జరిగినది. యిట్టి కార్యక్రమములో పాల్గొన్న వారు. ఫౌండర్ ఛైర్మెన్ డాక్టర్ వడ్ల గట్ట రాజన్న, మేనేజింగ్ ట్రస్టి గట్టు రాజేందర్, ఆర్గనైసింగ్ సెక్రటరీ వోడ్నాల శ్రీనివాస, ధర్మకర్త భారతాల రాజ సాగర్ శ్రీధర్, పెద్ది శ్రీనివాస్, రాజేష్, సత్యనారయణ, శ్రీనివాస్, సంతోష్, ప్రవీణ్, రమేష్, చిలకముక్కు నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## నారాయణదాసు ఆశ్రమంలో భగవద్గీత శిక్షణ తరగతులు

జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త:



జిల్లా కేంద్రంలోని శ్రీ నారాయణ దాసు ఆశ్రమంలో గత 5రోజులు గా శ్రీ వేముల రాంరెడ్డి గారి ఆధ్వర్యంలో జరుగుతున్న భగవద్ గీత శిక్షణ తరగతులు ఈ రోజు 15వ అధ్యాయంలోని పురుషోత్తమ ప్రాప్తి యోగం గురించి చెబుతుంటే శ్రోత లు తన్మయ్యత్వం తో వినడం కనిపించిందని సామాజిక కార్యకర్త తవుటు రాంచంద్రం తెలిపారు. ఈ నాటి కార్యక్రమం లో ఎలగందల కైలాసం, నూనె కుమార్, మార రాజేశం, కటుకం సురేష్, తవుటు రాంచంద్రం మాతలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముదిగంటి రవీందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

బీర్పూర్ ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలం లో ముదిగంటి రవీందర్ రెడ్డి అభిమానులు సీనియర్ బీజేపీ నాయకులు ఆధ్వర్యంలో రవీందర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీ బీర్పూర్ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో అర్చన కార్యక్రమాలు నిర్వహించి రవీందర్ రెడ్డి ఆయురారోగ్యాలతో ఉండాలని బిజెపిలో మరి ఉన్నత స్థానాల్లో ఎదగాలని స్వామి వారి కృప కటాక్షాలు ప్రాప్తి చెందాలని ప్రార్థించారు. తధానంతరం అలయ ప్రాంగణంలో జన్మదిన సందర్భంగా పండ్లు మిఠాయిలు పంపించేసి ఆనందంతో రవీందర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రవీందర్ రెడ్డి అభిమానులు సీనియర్ బిజెపి నాయకులు దుట నరేందర్, కంది రమేష్, సబ్బ దేవరాజం, నారపాక ప్రభాకర్ తదిత౯రులు పాల్గొన్నారు.

## వెంకటేశంను పరామర్శించిన మనోహర్ రెడ్డి

చందుర్తి-ప్రభాతవార్త:

చందుర్తి మండలం ఎన్గల్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు ముద్రకోల వెంకటేశం ఇటీవల గ్రామంలో రక్షిత మంచినీటి బావి వద్ద ప్రమాదవశాత్తు మోటర్ తాకి గాయపడి చేతికి తీవ్ర గాయాలై కరీంనగర్ లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా సోమవారం బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి ఆసుపత్రికి వెళ్లి పరామర్శించి,ప్రమాద వివరాలు అడిగి తెలుసుకున్నారు. అధైర్య పడొద్దు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. వెంకటేశం వైద్యం కోసం లక్ష రూపాయలకు పైగా ఖర్చు అవుతుండగా గ్రామస్తులు విరాళాలు సేకరించారు. నిరుపేద కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

## నూతన ఎస్. ఐ ని మర్యాదపూర్వకంగా కలిసిన బీజెపి మండల శ్రేణులు

బీర్పూర్ ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలంలో నూతనంగా ఎస్.ఐగా బాధ్యతలు స్వీకరించిన సబ్బాని రాజుని మండల బిజెపి శ్రేణుల ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించి అభినందనలు తెలిపినట్టు బీర్పూర్ బిజెపి మండల అధ్యక్షుడు అడేపూ నరసయ్య తెలిపారు. నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన రాజుకి బీర్పూర్ మండల బిజెపి శ్రేణుల ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలుకుతూ శుభాకాంక్షలు తెలుపుతున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఇన్చార్జ్ పాత రమేష్, బిజెపి సీనియర్ నాయకులు సీపతి రమేష్, ఘర్షకుర్తి రమేష్, కందుకూరి లక్ష్మణ్, ఉయ్యాల స్వామి, మామిడిపల్లి లింగన్న, బండారి రవి ,కస్తూరి లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.



## బుగ్గారంలో సర్పంచి ఎన్నికలు నిర్వహించవద్దు

పంచాయతీ లెక్కలు తేల్చండి

ఎన్నికలు నిర్వహించండి

జిల్లా కలెక్టర్ కు చుక్క గంగారెడ్డి విజ్ఞప్తి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

గ్రామ పంచాయతీ లెక్కలు తేల్చి దోషులందరిపై కేసులు నమోదు చేసి, చట్ట పరమైన కఠిన చర్యలు తీసుకునే దాకా బుగ్గారం సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలు నిర్వహించ వద్దని సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ కు సీనియర్ ఉద్యమకారుడు, తెలంగాణ జన సమితి పార్టీ జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి సోమవారం ప్రజావాణిలో వినతి పత్రం అందజేశారు ఆ విజ్ఞాపన పత్రం అందుకున్న జిల్లా కలెక్టర్ వెంటనే జిల్లా పంచాయతీ అధికారి సి.హెచ్. మదన్ మోహన్ ను పిలుచుకొని ప్రజావాణి వేదికగా తగు చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. అనంతరం చుక్క గంగారెడ్డి విలేఖరులతో మాట్లాడుతూ బుగ్గారం గ్రామ పంచాయతీలో కోటికి పైగా నిధులు దుర్వినియోగం అయ్యాయని పేర్కొన్నారు. పంచాయతీ అధికారులు అవినీతికి పాల్పడి చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు.క్రిమినల్ కేసులు నమోదు చేసి, ప్రత్యేకంగా నిధుల దుర్వినియోగం ను పరిశీలించి చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని 2024 డిసెంబర్ 6న లోకాయుక్త జారీ చేసిన ఆర్డర్ ను, 2025 మార్చి 10న జిల్లా కలెక్టర్ జారీ చేసిన ఆదేశాలను కూడా పంచాయతీ అధికారులు తుంగలో త్రొక్కారని ఆవేదన వ్యక్తం చేశారు. నియమ నిబంధనలను అనుసరించి సమగ్ర విచారణ చేసి, తగు చర్యలు తీసుకుంటూ నివేదిక సమర్పించాలని 2024 సెప్టెంబర్ 11న అప్పటి అదనపు కలెక్టర్ బి. గౌతమ్ రెడ్డి జిల్లా పంచాయతీ అధికారులకు ఆదేశాలు జారీ చేసిన ఉత్తర్వులను కూడా బే ఖాతర్ చేశారని ఆరోపించారు.సమాచార కమీషన్ ఇచ్చిన 18 ఆర్డర్లను, జిల్లా కలెక్టర్ ఆర్డీఏ ఆదేశాలను సైతం జిల్లా పంచాయతీ అధికారులు లెక్క చేయడం లేదన్నారు.లోకాయుక్త ఆర్డర్ ను జిల్లా కలెక్టర్, జిల్లా మెజిస్ట్రేట్ ఉత్తర్వులను, జిల్లా అదనపు కలెక్టర్ ఆదేశాలను, సమాచార కమీషన్ తీర్పులను కూడా ధిక్కరించి, చట్టాలను, వారి విధులను, వారి బాధ్యతలను కూడా ఉల్లంఘించిన జిల్లా, డివిజనల్, మండల పంచాయతీ అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

## 17న జాబ్ మేళా నిర్వహణ

జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతిరావు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

జిల్లాలోని నిరుద్యోగ యువకులకు హైదరాబాద్‌లోని సుశ్రిత ఇన్ఫ్రా ప్రాజెక్టులో ఉద్యోగాలు కల్పించుటకు జూలై 17న గురువారం రూమ్ నెంబర్ 225 నూతన కలెక్టర్ భవన సముదాయంలో గల జిల్లా ఉపాధి కార్యాలయంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి వై. తిరుపతి రావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సుశ్రిత ఇన్ఫ్రా ప్రాజెక్ట్స హైదరాబాద్ సంస్థలో 50 మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ పోస్టులు, 5 మార్కెటింగ్ మేనేజర్ పోస్టులు ఖాళీలు ఉన్నాయని, పోస్టులకు 10వ తరగతి, ఇంటర్ డిగ్రీ ఎంబీఏ ఆ పై చదివి ఉత్తీర్ణత సాధించిన వారు అర్హులని, వీరి వయస్సు 1835 లోపు, ఉండాలని, ఏటి పోస్టులకు పురుషులు మాత్రమే అర్హులని తెలిపారు. ఆసక్తి ఉన్నవారు జూలై 17న ఉదయం 11 గంటల సర్టిఫికేట్స్ జిరాక్స్‌లతో నెంబర్ 225 నూతన కలెక్టర్ భవన సముదాయంలో, పెద్దకాల్వల పెద్దపల్లి మొదటి అంతస్తులో వచ్చి తమ పేరు నమోదు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 8121262441, 9866019365, 8985336947 ఫోన్ నెంబర్ల నందు సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతిరావు ఆ ప్రకటనలో తెలిపారు.

## నర్సింగాపూర్ లో పాఠశాలలో వైద్య శిబిరం

చందుర్తి, ప్రభాతవార్త:



చందుర్తి మండలం నర్సింగాపూర్ ప్రాథమిక పాఠశాలలో (ఆర్ బి ఎస్ కే) ఆధ్వర్యంలో సోమవారం వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ ప్రభాకర్, డాక్టర్ అభినయ ఆధ్వర్యంలో పిల్లలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి తరగతి విద్యార్థుల ఎత్తు, బరువును నమోదు చేశారు. పిల్లల పెరుగుదల, లోపాలు, రక్తహీనతను గుర్తించారు. అనంతరం డాక్టర్లు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఆరోగ్యకరమైన అలవాట్లను పాటించాలన్నారు. ప్రతిరోజు పరిశుభ్రతను పాటిస్తూ మంచి పౌష్టికాహారాన్ని తీసుకోవాలన్నారు, ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జలంధర్ రెడ్డి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి కామిక్ రచనల పోటీలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





జగిత్యాల జిల్లా కేంద్రం లోని టీచర్స్ భవన్ (డి సి ఇ బి) లో జిల్లా లోని ఉన్నత పాఠశాల విద్యార్థులకు సోమవారం కామిక్ రచనల పోటీలు నిర్వహించబడినవి.ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఈ రోజుల్లో జరుగు తున్న సైబర్ మోసాలు,డ్రగ్స్ అబ్యూస్,ఆన్లైన్ గేమ్ మోసాల పట్ల అవగాహన కల్పించాలని ఉద్దేశంతో ఈ కామిక్ రచనల పోటీలు తెలంగాణ్ సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో నిర్వహించారని జిల్లా విద్యాధికారి రాము గారు వివరించారు.ఈ పోటీల్లో ప్రథమ స్థానం పొందిన సారంగాపూర్ మండలం జడ్పిహెచ్ఎస్ రంగపేటకు చెందిన భవితకు మరియు ద్వితీయ స్థానం పొందిన గొల్లపల్లి మండలం జడ్పిహెచ్ఎస్ రాఘవపేటకు చెందిన ధన లక్ష్మికి మరియు మూడవ స్థానం పొందిన జడ్పీహెచ్ఎస్ గర్ల్స్ ధర్మపురి కి చెందిన శ్రీ హర్షవర్ధన్ లకు జిల్లా విద్యాధికారి రాము బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమన్వయ అధికారి కొక్కుల రాజేష్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## ఉపాధ్యాయుల సర్దుబాటు కార్యశాల నిర్వహణ

జగిత్యాల బ్యూరో-ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో 2025 2026 విద్యా సంవత్సరానికి సమర్థ విద్యా బోధనకై విద్యార్థుల సంఖ్యను ఆధారంగా చేసుకుని , ఉపాధ్యాయుల ఖాళీల వివరాలను ఆధారంగా సర్దుబాటు ప్రక్రియలో భాగంగా సోమవారం జిల్లా విద్యాశాఖ అధికారి కె. రాము ఆధ్వర్యంలో జిల్లాలోని అన్ని మండలాల విద్యాధికారులకు మండల విద్యాశాఖ యం.ఐ.ఎస్ లకు జిల్లా కేంద్రంలోని డిసిఇబి లో ఉపాధ్యాయుల సర్దుబాటు చేయుటకు కార్యశాలను ఏర్పాటు చేసినారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం పొరపాట్లకు తావు లేకుండా ప్రత్యేక పరిశీలన అధికారుల కమిటీ ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో పెరిగిన సంఖ్య అన్ని మండలాల నుండి కేడర్ స్ట్రెంత్ వివరాలను, ఖాళీల వివరాలను, పనిచేస్తున్న ఉపాధ్యాయుల వివరాలను, విద్యార్థుల సంఖ్యలనమోదు వివరాలన్నింటినీ క్షేత్రస్థాయి నుండి మండల విద్యాధికారుల ద్వారా సమకూర్చుకొని వాటికి అనుగుణంగా పరిశీలన అధికారులు కమిటీ ద్వారా పరిశీలింప చేసి ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియ కార్యశాలను సజావుగా నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యశాలలో అన్ని మండలాల విద్యాధికారులు ఎంఐఎస్ లు కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్లు పెంచిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రామస్వామి

చందుర్తి జులై 14 ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు రిజర్వేషన్లు పెంచిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే నని కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు చింతపంటి రామస్వామి అన్నారు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ప్రకటించడం పట్ల చందుర్తి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం సంబరాలు జరిపి పాలాభిషేకం చేశారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు, ఈ సందర్భంగా రామస్వామి మాట్లాడుతూ రాహుల్ గాంధీ జోడోయాత్రలో భాగంగా ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణలో అధికారంలోకి వచ్చిన వెంటనే బీసీ కులగనన చేపట్టి దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు, బీసీ కులగనలతో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు ఎక్కువ సీట్లు వచ్చే అవకాశం ఉందన్నారు, బీసీ లెక్కలను తీసేందుకు దేశంలో ఏ పార్టీ ముందుకు రావడం లేదన్నారు, ఈ ఘనత రాహుల్ గాంధీ. రేవంత్ రెడ్డికి దక్కిందన్నారు, ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి నాగం కుమార్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు న్యాత నవీన్ నాయకులు గో ట్టే ప్రభాకర్, పులి సత్యం, పుల్కం మోహన్, లచ్చయ్య, బాణాల రవీందర్ రెడ్డి, మ్యాకల గణేష్ గణేష్, అజయ్, ఇందూరి మధు, గంట మల్లేశం,మ్యాకల పర్శరాములు తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త

## సంఘ భవనానికి ఎంపీ నిధులు మంజూరు

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని గంగపుత్ర సంఘానికి ప్రొసిడింగ్ పత్రలను భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు బాయి లింగారెడ్డి సంఘం సభ్యులకు సోమవారం అందచేశారు. నిజామాబాద్ ఎంపీ అరవింద్ ధర్మపురి నిధుల నుంచి మంజూరి అయిన 4లక్షల ప్రొసీడ్ పత్రలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజామాబాద్ ఎంపీ నిదుల నుంచి మరి కొన్ని నిధులు మండలానికి మంజూరు చేస్తానని హామీ ఇచ్చినట్లు అయన తెలిపారు. ఈ కార్యక్రమం లో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి పంతంగి వెంకటేష్, బీజేపీ నాయకులు మహేందర్, గంగపుత్ర సంఘస్తులు ఆర్మూర్ శంకర్ ,నూతికట్టు గంగాధర్ వాల్గోట్ నరేష్, కునింటి నరేందర్,కల్లెడ రాజశేఖర్, కల్లెడ సాయికుమార్, తోపారపు ప్రవీణ్, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## 18న జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీలు ప్రారంభం

మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త :

మెట్‌పల్లి మినీ స్టేడియంలో ఈనెల 18న జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీలు ఉదయం 9 గంటలకు జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే పోటీలకు జిల్లాలోని వివిధ పాఠశాలలు కళాశాలలు యువతీ, యువకులు మండలాలు గ్రామాల క్రీడాకారులు 11వ తెలంగాణ రాష్ట్ర స్థాయి ఆగస్టు 3/4 తేదీలలో హనుమకొండ లో జరిగే పోటీల కొరకు జగిత్యాల జిల్లా స్థాయి పోటీలు నిర్వహించడం జరుగుతుందని ఆసక్తి గల క్రీడాకారులు అండర్ 14/16/18/20/మెన్ .ఉమెన్ రన్నింగ్, లాంగ్ జంప్. షాట్ పుట్. హై జంప్. వాకింగ్ తదితర ఈవెంట్లు ఉంటాయి పూర్తి వివరాలకు 9852138220 బి. కొమురయ్య ను సంప్రదించాలని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఏలేటి ముత్యయ్య రెడ్డి తెలిపారు

## మహిళా ఉద్యోగులకు 2వ బ్యాచ్ ఇనీషియల్ రెస్క్యూ శిక్షణ ప్రారంభం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:

సింగరేణి ఆర్జీ2 ఏరియా రెస్క్యూ స్టేషన్‌లో మహిళా ఉద్యోగులకు 2వ బ్యాచ్ ఇనీషియల్ రెస్క్యూ శిక్షణ సోమవారం ప్రారంభమైంది. ఈ శిక్షణకు ఆర్జీ 1, 2, శ్రీరాంపూర్, భూపాలపల్లి ఏరియాలలో పని చేస్తున్న 9 మంది మేనేజ్మెంట్ ట్రైనీ (మైనింగ్) మహిళా అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రెస్క్యూ జిఎం శ్రీనివాస రెడ్డి, విశిష్ట అతిథులుగా జిడికె 11వ గని ప్రాజెక్ట్ అధికారి సిహెచ్.శ్రీనివాస్, రెస్క్యూ సూపరింటెండెంట్ రాజేందర్ రెడ్డి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ శిక్షణ ద్వారా మహిళా ఉద్యోగులు అత్యవసర పరిస్థితుల్లో సకాలంలో స్పందించే నైపుణ్యం కలిగి ఉండేందుకు ఈ శిక్షణ ఎంతగానో దోహదం చేస్తుందని, మహిళల వినియోగ సామర్థ్యం అభివృద్ధికి, ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుందని అన్నారు. మహిళ ఉద్యోగులకు 17 రోజుల పాటు ఇనీషియల్ శిక్షణ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ శిక్షణలో వారికి మైనింగ్ థియరీ, గ్యాసెస్, గ్యాస్ డిటెక్టర్స్, ఫస్ట్ ఎయిడ్, రెస్క్యూ రికవరీ, ఫైర్ ఫైటింగ్, ఫైర్ ఎక్స్టింగ్విషర్స్ స్పెషలైజ్డ్ ఎక్విప్మెంట్స్ తదితర విషయాలపైన శిక్షణ ఇవ్వడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ తిరుపతి, మూర్తి, ట్రైనర్స్ కిషన్ రావు, సాజిద్ అలీ, మురళి, శ్రావణ్, సందీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# సిరిసిల్ల వార్త

## గ్రీవెన్స్ డే లో 28 ఫిర్యాదులు స్వీకరణ

*సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త*

ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ మహేష్. బి.గితే అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 28 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి,



వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు . గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని అన్నారు.

## ఖగోళ యాత్రికుడు శుభాంశు శుక్లాకు విద్యార్థుల వినూత్న శుభ స్వాగతం

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*

భారతదేశం నుంచి అంతరిక్షానికి వెళ్లిన రెండవ ఖగోళ యాత్రికుడు శుభాంశు శుక్లా భూమికి తిరిగివచ్చిన సందర్భాన్ని పురస్కరించుకొని, గంభీరావుపేట మండలం దమ్మన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సోమవారము వినూత్నంగా స్వాగతం పలికారు. విద్యార్థులు అంతరిక్ష రంగవల్లిలతో పాఠశాల మైదానాన్ని అలంకరించడంతో పాటు , కాగితంతో తయారు చేసిన గ్లోబ్‌లు ప్రదర్శిస్తూ, దేశభక్తి గీతం "సారే జహా2 సె అచ్చా" ను ఆలపించారు. అంతేకాకుండా, శుభాంశు శుక్లా ప్రయాణ విశేషాలను చూపించే విపులమైన పోస్టర్ రూపొందించారు. కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు బోయన్నగారి నారాయణ మాట్లాడుతూ,"శుభాంశు శుక్లా సుమారు 18 రోజుల పాటు అంతరిక్షంలో గడిపినట్టు తెలిపారు. ఆ సమయంలో ఆయన భూమి చుట్టూ సుమారు 96 లక్షల కిలోమీటర్లు ప్రయాణించి అంతరిక్ష నావ ఖఇఎస్ఎస్ఖ లో ఉన్నప్పుడే అనేక శోధనలు చేపట్టినట్లు విద్యార్థులు వివరించారు. యూరీ



గగారిన్, రాకేష్ శర్మ తరువాత అంతరిక్షానికి వెళ్లిన రెండవ భారతీయుడు శుక్లా" అని పేర్కొన్నారు. కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో అంతరిక్ష విజ్ఞానం, దేశభక్తి, మరియు శాస్త్రీయ ఆవిష్కరణల పట్ల ఆసక్తి పెరుగనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## జీవాలకు నట్టల నివారణ మందులు పంపిణి చేయాలి

*గంభీరావుపేట, ప్రభాతవార్త*

:గొర్రెలు మేకలకు నట్టల నివారణ మందులు వెంటనే పంపిణీచేయాలని గంభీరావుపేట యాదవ సంఘం మండల అధ్యక్షుడు దోమకొండ కృష్ణ కాంత్ యాదవ్ సోమవారము ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. గొర్రెలు మేకలకు ఏడాదికి నాలుగు సార్లు నట్టల నివారణ మందులు వేయాల్సి ఉండగా ప్రభుత్వం నుండి ఏడాదికి రెండుసార్లు పంపిణీ చేసేదని, రెండేళ్లుగా పంపిణీ చేయడం లేదని దీంతో గొర్రెలు మేకల పెంపకం దారులపై తీవ్ర భారం పడుతోందని మండిపడ్డారు. ప్రభుత్వం మందులు సరఫరా చేయకపోవడంతో ప్రైవేట్ దుకాణదారులను ఆశ్రయించటంతో యాదవులు ఆర్థికంగా నష్టపోతున్నారని తెలిపారు. ప్రస్తుతం వర్షాకాల సీజన్ కావడంతో నట్టల నివారణ మందులను జీవాలకు వేయిస్తే ఆరోగ్యవంతంగా ఉండి బరువు పెరిగి లాభదాయకంగా ఉంటుందని అన్నారు. మండలంలో మొత్తం గొర్రెలు 32వేలు, మేకలు 12వేల వరకు ఉన్నట్లు తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని నట్టల నివారణ మందులు పంపిణీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

## ఎస్ఐ గా బాధ్యతలు స్వీకరించిన క్రాంతి కుమార్ కు సన్మానం

*జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:*

ఇల్లందకుంట పోలీస్ స్టేషన్ కు ఇటీవల బదిలీపై వచ్చి ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన క్రాంతి కుమార్ ని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చేసి దేవస్థానం యొక్క మెమొంటోను బహుమతిగా అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థానం చైర్మన్ ఎస్ఐతో మాట్లాడుతూ గ్రామాలలో ప్రజా సమస్యలు ఎప్పటికప్పుడు తమరి దృష్టికి వచ్చినవి పరిష్కరించాలని శాంతి భద్రతలకు ప్రాముఖ్యత ఇవ్వాలని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు శాంతియుతంగా జరిగే విధంగా అన్ని పార్టీల నాయకులకు తగిన సూచనలు చేయాలని అన్నారు. నేరాల నియంత్రణలో పోలీసులు చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణ విషయంలో పోలీస్ శాఖకు కాంగ్రెస్ పార్టీ పక్షాన పూర్తి సహాయ, సహకారాలు అందిస్తామని, న్యాయం కోసం పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు సత్వర న్యాయం అందించి వారికి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణ అధికారి సుధాకర్, ధర్మకర్తలు పరమేష్, కిరణ్, తిరుపతి రెడ్డి, కిషన్ రెడ్డి, చిరంజీవి, రామ్ రెడ్డి, రాజేందర్, నగేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## మత్తు పదార్థాలు సేవిస్తే భవిష్యత్తు నాశనం

*జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాత వార్త:*

మత్తు పదార్థాలు సేవిస్తే భవిష్యత్తు నాశనం అవుతుందని హుజురాబాద్ టౌన్ సిఐ టి. కరుణాకర్ అన్నారు. సోమవారం హుజురాబాద్ పట్టణంలోని అనుమానిత ప్రాంతాలు, రద్దీగా ఉండే ప్రాంతాల్లో డాగ్ స్క్వాడ్ తో కలిసి ఆయన తనిఖీలు నిర్వహించారు. హుజురాబాద్ పట్టణంలోని కొన్ని ప్రాంతాలలో గత కొద్ది రోజులుగా గంజాయి, మత్తు పదార్థాలు సేవిస్తున్నారని, అమ్ముతున్నారని అనుమానంతో రద్దీ ఉండే ప్రదేశాలలో కరీంనగర్ స్పెషల్ టీం తో అనుమానిత ప్రదేశాలను, బస్టాండ్, కొన్ని సూపర్ మార్కెట్లను, అనుమానిత ప్రాంతాలను తనిఖీ చేసి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్మానుష ప్రాంతాలలో ఎవరైనా మత్తు పదార్థాలు, గంజాయి లాంటి వాటిని సేవిస్తే వారి సమాచారాన్ని పోలీస్ వారికి ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని అన్నారు. ఈ తనిఖీలలో ఇన్స్పెక్టర్ ఎస్ఐ రాధా కిషన్, డాగ్ స్క్వాడ్ సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రజావాణితో సమస్యల పరిష్కారం

*సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త*



ప్రజావాణితో ప్రజా సమస్యలకు పరిష్కారం లభిస్తుందని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుంచి కలెక్టర్ 244 దరఖాస్తులను స్వీకరించారు. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆయా అర్జీలు క్షేత్ర స్థాయిలో పరిశీలించి, పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, జెడ్పీ సీఈఓ వినోద్ కుమార్, డీఆర్డీఓ శేషాద్రి, జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోటు బుక్కులు పంపిణి

*ఇల్లంతకుంట,ప్రభాతవార్త*

మండలములోని వంతడుపుల గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బిజెపి నాయకులు సోమవారం నోటు బుక్కులు,పెన్నులు అందించారు. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్



జన్మదినం సందర్భంగా ప్రాథమిక పాఠశాలలో పిల్లలకు నోటు బుక్కులు,పెన్నులు అందించామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, మండల బి.జె.పి ఉపాధ్యక్షుడు చిమ్మరగొట్టు శ్రీనివాస్, బత్తిని స్వామి, తిప్పారపు శ్రావణ్, కాట్నపల్లి రవీందర్ రెడ్డి, మిట్టపల్లి మధు, సంతోష్ కుమార్, దుర్మట్ల కనకయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు విద్యా సామాగ్రి అందజేత

*హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:*

సోమవారం హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని బోర్నపల్లి జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులకు స్కై గ్రూప్ ఆధ్వర్యంలో విద్యా సామాగ్రి, టై, బెల్టు, పరీక్ష పాడ్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్కై గ్రూప్ సభ్యులను వారి సేవ గుణాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండ రాజి రెడ్డి, గ్రామ పెద్దలు మాసాడి ముత్యం రావు, టీచర్లు మంతిని శ్రీనివాస్, ఎస్ఎంసి మాజీ చైర్మన్ గంట సంపత్, స్కై గ్రూపు నిర్వాహకులు చేలిక అఖిల్, చేలిక నేతాజీ తదితరులు పాల్గొన్నారు.

# లక్షల కోట్ల అప్పులతో ఆర్థిక విధ్వంసం చేసిన పార్టీ బిఆర్ఎస్

◆మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మిగిల్చిన గత బి ఆర్ ఎస్ పార్టీది

◆25 లక్షల మంది రైతులకు రుణమాఫీ చేసిన కాంగ్రెస్ పార్టీ..

◆ఎన్నికల హామీలు నెరవేరుస్తున్న తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం..

◆విలేకరుల సమావేశంలో చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం

కొడిమ్యాల, ప్రభాతవార్త:



ఆనాడు తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన శ్రీమతి సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్ర నూతనంగా ప్రకటించిన తరుణంలో మిగులు బడ్జెట్గా ఉన్న తెలంగాణ రాష్ట్రం గత పది సంవత్సరాలు పరిపాలించిన బిఆర్ఎస్ రాచరిక పాలనలో లక్షల కోట్ల అప్పుల్లో చేరిందని జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. సోమవారం రోజున కొడిమ్యాల మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం మాట్లాడుతూ ఆనాటి యూపీఏ చైర్పర్సన్ సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించి రాష్ట్ర ప్రజల ఆకాంక్ష నెరవేర్చారని ఆనాడు రాష్ట్రం మిగులు బడ్జెట్ తో ఉందని గత టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రాగానే రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని అన్నారు. ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో 25 లక్షల మంది రైతులకు రైతు రుణమాఫీ చేసి దేశంలో నెంబర్ వన్ గా రైతుల గుండెల్లో సంతోషం నెలకొల్పిందని అన్నారు. పది సంవత్సరాలు పరిపాలించిన బిఆర్ఎస్ పార్టీ చేయలేని సంక్షేమ అభివృద్ధి పథకాలు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలోనే అభివృద్ధి చేశామని గత రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన పథకాలను ఆపకుండా అదేవిధంగా నడిపిస్తూ ఆర్థికంగా దివాలా తీసిన కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు చాకచక్యంగా పనిచేస్తూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ప్రజా సంక్షేమానికి కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు. అదేవిధంగా మహిళలకు ఎక్కడికి వెళ్లినా ఉచిత బస్సు సౌకర్యం 200 యూనిట్ల లోపు ఉచిత కరెంట్ బిల్, అదేవిధంగా సంవత్సర కాలంలో 60 వేల ఉద్యోగాలు భర్తీ చేసి తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్ష నెరవేర్చిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆయన అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా మూడు దశాబ్దాల కాలం పాటు చేస్తున్న ఎస్సీ వర్గీకరణను సుప్రీంకోర్టు ఆదేశాలు రాగానే రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలుచేసి బలహీన వర్గాల మద్దతుగా నిలిచిందని అన్నారు. అదేవిధంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేసి అన్ని వర్గాలకు న్యాయం జరిగేలా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ముందుకు వెళ్తుందని ప్రజా ప్రభుత్వంలో ప్రజల శ్రేయస్సే లక్ష్యంగా ముందుకు సాగుతున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమని ఎమ్మెల్యే సత్యం అన్నారు. ఇట్టి సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిలువేరి నారాయణ గౌడ్, పాక్స్ చైర్మన్ కొడిమ్యాల మేన్నేని రాజనర్సింగారావు, మాజీ సర్పంచ్ పిడుగు ప్రభాకర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పర్లపల్లి ప్రసాద్, నాయకులు చంద్రమోహన్ రెడ్డి, స్వామి, రవి, రాజేందర్, కడారి మల్లేశం, మ్యాకల మల్లేశం, మండలంలోని వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇండ్ల నిర్మాణ సామాగ్రి ధరల నియంత్రణకు పకడ్బందీ చర్యలు

◆జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్

◆నిబంధనల ప్రకారం ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు ఇసుక, మోరం కేటాయింపు

◆ట్రాక్టర్ ఇసుక రవాణాకు 1500 రూపాయలు మించి చెల్లించవద్దు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:



ఇండ్ల నిర్మాణ సామాగ్రి ధరల నియంత్రణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సంబంధిత అధికారులను ఆదేశించారు . సోమవారం సమీకృత కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ సామాగ్రి ధరల నియంత్రణ పై ఎస్పీ మహేష్ బి గీతే తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ ఇంటి నిర్మాణానికి అవసరమైన స్టీల్, సిమెంట్, కంకర, ఇటుక ధరలు పెరగకుండా నియంత్రించాలని అన్నారు.ఇసుక సమస్య లబ్దిదారులకు రాకుండా ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేస్తుందని అన్నారు. ఇసుక 6 వేలకు అమ్ముతున్నట్లు వార్తలు వస్తున్నాయని, దీని పై మండల స్థాయిలో తహసిల్దార్ లు దృష్టి సారించాలని,లబ్దిదారుల పై రవాణా ఖర్చు మినహా ఇసుక కొనుగోలు నిమిత్తం ఎటువంటి భారం పడటానికి వీలు లేదని అన్నారు.ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల వద్ద అధిక ధరలకు ఇసుక ఎవరు విక్రయిస్తున్నారో విచారించాలని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పేరుతో ఇసుక అక్రమ రవాణా జర్గకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ప్రతి మండలంలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించి 1500 కంటే ఎక్కువ ట్రాక్టర్ ఇసుక రవాణా కోసం తీసుకుంటే సమాచారం అందించాలని, అటువంటి వారి పై పోలీస్ కేస్ నమోదు చేయడం జరుగుతుందని అన్నారు.మండల అధికారులు సెలవు రోజుల్లో హెడ్ క్వార్టర్ లో అందుబాటులో ఉండాలని , ఏదైనా వ్యక్తిగత పని పై ఉండలేకపోతే ప్రత్యామ్నాయ అధికారి అందుబాటులో ఉంచాలని అన్నారు. రైతులు లబ్దిదారుల ఉంటే వారి ట్రాక్టర్ లను కూడా ఉపయోగించి ఇసుక తీసుకుని వెళ్ళవచ్చని అన్నారు. ఎస్పీ మహేష్ బి గీతే మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం ఇసుక, మోరం తరలింపు అనుమతుల మేరకు మాత్రమే జరగాలని, అనుమతి పత్రాలు లేనిది జర్గడానికి వీలు లేదని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పేరిట అక్రమ రవాణా జరగకుండా జాగ్రత్త వహించాలని అన్నారు. జిల్లాలో ఎక్కడా కూడా నోటి మాట తో ఇసుక, మోరం తరలించడానికి వీలు లేదని, సరియైన అనుమతి పత్రాలతో మాత్రమే రవాణా చేయాలని లేనియెడల అట్టి వాహనాలను సీజ్ చేసి వారిపై కేసులు నమోదు చేస్తామని తెలిపారు.ఈ సమావేశంలో సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేషాద్రి, పీడీ హౌసింగ్ శంకర్, జెడ్పీ సి.ఈ.ఓ. వినోద్, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, తహసిల్దార్ లు , సంబంధిత సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల డీలర్లతో జిల్లా అధికారుల సమీక్ష

ముత్తారం, ప్రభాతవార్త.



జిల్లా అధికారులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముత్తారం మండలంలోని ఎరువుల డీలర్లతో సోమవారం సమీక్ష నిర్వహించారు. ముత్తారం రైతు వేదిక నుంచి ఎరువుల డీలర్లు ఈ సమీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎరువుల డీలర్లకు నానో యూరియా ఆవశ్యతను వివరించారు. అదేవిధంగా మండలంలో ఎరువుల లభ్యత, ఈ పాస్ మిషన్ ద్వారా ఎరువుల క్రయ విక్రయాల గురించి, విధి విధానాల గురించి తెలిపారు. ఎరువుల క్రయవిక్రయాలు తప్పకుండా ఈ పాస్ మిషన్ ద్వారానే చేయాలని సూచించారు. ఈ కార్య క్రమంలో మండల వ్యవసా యాధికారి అనూషతోపాటు ఎరువుల డీలర్లు పాల్గొన్నారు.

## అర్హులైన లబ్దిదారులకు ఇందిరమ్మ ఇల్లు

-ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



అర్హులైన లబ్దిదారులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయిస్తానని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని రైతువేదికలో ఎమ్మెల్యే కోటాలో మంజూరి అయిన 138 మంది లబ్దిదారులుకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ పత్రాలను స్థానిక నాయకులతో కలిసి సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ లబ్దిదారులు పనులు ప్రారంభించుకోని ప్రభుత్వం ఇస్తున్న రుపాయలు 5 లక్షల అకౌంట్ ధ్వార పోందలన్నారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఎంపీడీఓ రామకృష్ణ, మాజీ వైస్ ఎంపీపీ నోముల లక్ష్మారెడ్డి, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు దశరథ్ రెడ్డి, జెడి సుమన్, సురేష్ రెడ్డి, ఆయా గ్రామల పంచాయతీ కార్యదర్శులు,లబ్దిదారులు, బీఆర్ఏస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన ఓదెల మల్లన్న బ్రహ్మోత్సవాలు

ఓదెల ప్రభాతవార్త:





పెద్దపల్లి జిల్లాలోని అతిపెద్ద శైవ క్షేత్రమైన ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో పెద్దపట్నం అగ్నిగుండ బ్రహ్మోత్సవాల వేడుకలు రెండు రోజులుగా కార్యక్రమాలను నిర్వహించినారు వేద పండితుల మధ్యల రాత్రి 10 గంటల నుండి అగ్నిగుండ ప్రజ్వలన పెద్దపట్నం కార్యక్రమాలను నిర్వహించి సోమవారం ఉదయత్పూర్వం 5 గంటలకు భక్తులు భక్తిశ్రద్ధలతో అగ్నిగుండం దాటారు తదనంతరం దక్షయాగ కథ శ్రవణం గెలుపు ఉత్సవం శ్రీ స్వామివారి కి మహా న్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం హారతి మంత్రపుష్పం తీర్థప్రసాద వితరణ మొదలగునవి కార్యక్రమాలను నిర్వహించినారు ఈ సందర్భంగా ఆలయ ఈవో బి సదయ్య మాట్లాడుతూ శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో ప్రతి ఏటా నిర్వహించే పెద్దపట్నం అగ్నిగుండం బ్రహ్మోత్సవాల కార్యక్రమాలకు వివిధ ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో వచ్చి భక్తులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశామని అదేవిధంగా ఈ బ్రహ్మోత్సవాల కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రామగుండం సిపి, పెద్దపల్లి డిసిపి, ఏసీపి ఆదేశాల మేరకు సుల్తానాబాద్ సిఐ సుబ్బారెడ్డి పోత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ పర్యవేక్షణలో పోలీసులు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేసినందుకు పోలీస్ శాఖ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపినారు.

# ఎంపీడీవోలు క్షేత్రస్థాయిలో సందర్శించాలి

**◗ కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:**



జిల్లాలో పలు ప్రభుత్వ భవనాల నిర్మాణం,మరమ్మతులు వంటి అభివృద్ధి పనులపై ఎంపిడివోలు క్షేత్రస్థాయిలో సందర్శించి త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలని కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ లోప్రజావాణి కార్యక్రమం అనంతరం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి జిల్లా అధికారులు, ఎంపీడీవోలు మున్సిపల్ కమిషనర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో వివిధ పథకాల ద్వారా మంజూరైన నిధులతో నిర్మిస్తున్న ప్రభుత్వ భవనాలు త్వరితగతిన పూర్తి చేసేలా చూడాలన్నారు. పాఠశాలలు, ప్రభుత్వ భవనాల్లో మౌలిక వసతుల కల్పన,కిచెన్ షెడ్ టాయిలెట్,ప్రహరీ గోడ వంటివి పూర్తి చేయాలని ఆదేశించారు. ఎంపీడీవోలు క్షేత్రస్థాయిలో సందర్శించి ప్రతి పనినీ పర్యవేక్షి ంచాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలు నిర్వహిస్తున్న పలు ప్రభుత్వ భవనాలు కమ్యూనిటీ హాళ్లలో మరమ్మతులు చేపడుతున్నామని, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, జిల్లా సంక్షేమ అధికారి ఈ పనులను పర్యవేక్షి స్తూ త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. పెండింగ్ కోర్టు కేసులపై దృష్టి సారించాలని,ఎప్పటికప్పుడు కౌంటర్ దాఖలు చేయాలని తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు కోసం వచ్చిన దరఖాస్తులను పరిగణలోకి తీసుకొని అర్హులైన లబ్ధిదారులు ఉంటే తదుపరి జాబితాలో చోటు కల్పించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆయిల్ ఫామ్ సాగు పట్ల రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా వ్యవసాయ అధికారిని ఆదేశించారు. ప్రైవేట్ అంబులెన్స్ లను ప్రభుత్వ ఆసుపత్రులకు అతి సమీపంలో నిలుపుతున్నారని, ఈ విధానాన్ని కట్టడి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా రెవిన్యూ అధికారి వెంకటేశ్వర్లు, ఆర్డిఓ మహేశ్వర్, ఏవో సుధాకర్ పాల్గొన్నారు. ప్రజావాణికి 339 దరఖాస్తులు: "ప్రజావాణి"లో భాగంగా కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. 339 అర్జీలు రాగా పరిష్కారం కోసం వాటిని వివిధ శాఖల అధికారులకు బదిలీ చేశారు. ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యత ఇచ్చి వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

# పదేళ్ల నిరీక్షణకు తెర

- ■కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియ షురూ
- ■జిల్లాలో 78,179 కుటుంబాలకు ప్రయోజనం
- ■డీసీసీ అధ్యక్షుడు, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

**మానకొండూర్, ప్రభాతవార్త:**



రాష్ట్ర ప్రజలు పదేళ్ల నుంచి ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గంలో ప్రారంభించడం ద్వారా రాష్ట్రంలో కార్డుల జారీ ప్రక్రియకు శ్రీకారం చుట్టారని కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సోమవారం పత్రికా ప్రకటన ద్వారా జారీ చేశారు. జిల్లాలో కొత్తగా 78,179 రేషన్ కార్డులు :రాష్ట్రంలో కొత్తగా 5.61 లక్షల రేషన్ కార్డులు జారీ కానుండగా, కరీంనగర్ జిల్లాలో 78,179 తెల్ల రేషన్ కార్డులు పంపిణీ కానున్నాయని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి తెలిపారు. జిల్లాలోని 16 మండలాల్లో కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న వారు ఒకటవ దశలో 38282 మంది, రెండో దశలో 47,120 మందిని కలుపుకొని మొత్తం 78,179 రేషన్ కార్డులు పంపిణి కానున్నాయని తెలిపారు. మానకొండూర్ మండలంలో 5113 కొత్త రేషన్ కార్డులు, తిమ్మాపూర్ మండలంలో 3,366 , శంకరపట్నం మండలంలో 3,256 కార్డులు, గన్నేరువరం మండలంలో 1,520, కరీనగర్ కార్పొరేషన్ పరిధిలో 18,484, కరీంనగర్ మండలంలో 4,381, కొత్తపల్లి మండలంలో 5,079, రామడుగు మండలంలో 4,315 , సైదాపూర్ మండలంలో 3,098, హుజూరాబాద్ మండలంలో 6,0 31, జమ్మికుంట మండలంలో 5,060, ఇల్లందకుంట మండ లంలో 2,374, వీణవంక మండ లంలో 3929, చొప్పదండి మండ లంలో 3,842, చిగురుమామిడి మండలంలో 3,172, గంగాధర మండలంలో 5,159 కొత్త కార్డులు జారీ కానున్నాయని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ వివరించారు. ఇక నుండి పాత వారితోపాటు కొత్త రేషన్ కార్డు దారులు కూడా చౌకధరల దుకాణాల నుంచి సన్న బియ్యం పథకానికి అర్హులన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రేషన్ కార్డులపై నాణ్యత కలిగిన సన్నబియ్యం ఇస్తున్న మాదిరిగా దేశంలోని ఏ రాష్ట్రంలోనూ ఇవ్వడం లేదని ఆయన స్పష్టం చేశారు. కార్డుల జారీ ప్రకియ నిరంతర కొనసాగుతున్నందున ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే కవ్వంపల్లి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన రేషన్ కార్డులను గ్రామాల వారిగా ప్రతి ఇంటికి పంపిణీ చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు.

# ప్రభుత్వ బాలికల హైస్కూల్‌ను సందర్శించిన అదనపు కలెక్టర్

**-ఉపాధ్యాయుల పనితీరుపై అసంతృప్తి**

**మానకొండూర్, ప్రభాతవార్త :**





మానకొండూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల హై స్కూల్, భవిత పాఠశాలను జిల్లా అదనపు కలెక్టర్ అశ్విని తనాజి వా ఖడే సోమవారం సందర్శించారు. బాలికల ప్రభుత్వ హైస్కూల్లో అదనపు కలెక్టర్ సందర్శనలో భాగంగా పాఠశాలలో ఆరవ తరగతి విద్యార్థులను తెలుగు, ఇంగ్లీష్ పాఠ్యాంశాలను విద్యార్థులు సరిగా చదవలేక పోయారు, గణిత శాస్త్రం విభాగంలో విద్యార్థులు సరిగా లెక్కలు చేయకపోవడం పట్ల ఉపాధ్యాయుల పనితీరుపై అదనపు కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆరోవ విద్యార్థులు వారి పాఠ్యాంశాలను తెలుగు ఇంగ్లీషులో కఠిన పదాలు చదవలేకపోతున్నారంటే ఉపాధ్యాయులుగా విద్యార్థులకు సరిగా బోధించడం లేదా.? మీరేం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మరో మాసంలో పాఠశాలను మరోసారి సందర్శిస్తానని అప్పుడు విద్యార్థులు తప్పకుండా పాఠ్యాంశాలను క్లుప్తంగా చదివించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని జిల్లా అదనపు కలెక్టర్ ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం భవిత పాఠశాలల సందర్శించి పిల్లలకు మెనూ ప్రకారం భోజనాన్ని అందిస్తున్నారా లేద అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ విజయ్ కుమార్, ఎంపీడీవో వరలక్ష్మి ్మ, ఎంఈఓ మధుసూదనాచారి, ఏవో శ్రీనివాసరెడ్డి, ఆర్ ఐ ప్రీతి, హై స్కూల్ హెచ్ఎం ఇంచార్జ్ శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ వార్త

# గౌడ సంఘం మండల అధ్యక్షుడు ఎరుకల శ్రీనివాస్ జన్మదిన వేడుకలు

**మానకొండూర్, ప్రభాతవార్త:**



మానకొండూర్ మండల తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎరుకల శ్రీనివాస్ గౌడ్ జన్మదిన వేడుకలను సోమవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గౌడ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నల్లగొండ తిరుపతి గౌడ్ పాల్గొని కేక్ కట్ చేసి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుపతి గౌడ్ మాట్లాడుతూ. ఎరుకల శ్రీనివాస్ గౌడ్ మాజీ సర్పంచ్ గా, తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడిగా ప్రజలకు, గౌడ సంఘ సంక్షేమం కోసం వారు అందిస్తున్న సేవలను కొనియాడారు. రాబోయే రోజుల్లో శ్రీనివాస్ గౌడ్ ప్రజల ఆశీస్సులతో పదవులు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎరుకల శ్రీనివాస్ గౌడ్, నాయకులు రాజు, స్వామి, దారి పెల్లి సంపత్, బొందయ్య, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# బదిలీలతో కూడిన ఉపాధ్యాయ పదోన్నతులు చేపట్టాలి

**ఎస్టియు జిల్లా అధ్యక్షులు మచ్చ శంకర్**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



ఉపాధ్యాయులకు వెంటనే బదిలీలతో కూడిన పదోన్నతులు చేపట్టాలని స్టేట్ టీచర్స్ యూనియన్ (ఎస్టియు) జిల్లా అధ్యక్షులు మచ్చ శంకర్ ప్రభుత్వాన్ని కోరారు.సారంగాపూర్ మండలంలో పలు పాఠశాలల్లో సోమవారం ఎస్టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు .ఈ సందర్భంగా మచ్చ శంకర్ మాట్లాడుతూ స్కూల్ అసిస్టెంట్ నుండి ప్రధానోపాధ్యాయులకు, ఎస్జీటీ నుండి స్కూల్ అసిస్టెంట్ లకు బదిలీలతో కూడిన పదోన్నతులు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బదిలీలు చేయకుండా పదోన్నతులు కల్పిస్తే సీనియర్ ఉపాధ్యాయులు నష్టపోతారని తెలిపారు. ఉపాధ్యాయుల జీపీఎఫ్ , మెడికల్ బిల్లులు చెల్లించాలని, ఉపాధ్యాయుల రిటైర్మెంట్ రోజే వారికి రావాల్సిన అన్ని రకాల నగదును చెల్లించాలని కోరారు. పీఆర్సీ అలాగే పెండింగ్ 5 డి.ఏ లు ప్రకించా లన్నారు.కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సుద్దాల శ్రీధర్,భూక్యా మురళి ,జిల్లా కార్యదర్శి జోగ రవి, మండల అధ్యక్ష కార్యదర్శులు గుండెల నరేష్ , విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

# పారుపల్లిలో వైద్య శిబిరం

**ముత్తారం, ప్రభాతవార్త.**

ముత్తారం మండలంలోని పారుపల్లి ఎస్టీ కాలనీలో మండల వైద్యాధికారి డాక్టర్ అమరేందర్ రావు సోమవారం మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా 42 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. అదేవిధంగా 8 మంది నుంచి రక్త నమూనాలను సేకరించారు. అనంతరం మందులు పంపిణీ చేశారు. వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు పట్ల అవగాహన కల్పిస్తూ, తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ఎం.శ్రీనివాస్, కోట రమాదేవి, టి.విజయలక్ష్మి తదితరులున్నారు.


# స్థాయికి మించి అనుచిత వ్యాఖ్యలు చేస్తే.. నాలుక చీరేస్తాం..

### నీ బ్లాక్‌మెయిల్ దందాలకు ఫుల్‌స్టాఫ్ పెడుతాం.. కాంగ్రెస్ యువజన నాయకుడు.. సందమల్ల

**హుజురాబాద్ టౌన్, ప్రభాతవార్త:** హుజురాబాద్ నియోజకవర్గంలో రోజురోజుకు కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలనకు ప్రజలు అడుగడుగున బ్రహ్మరథం పడుతుంటే.. కంటగింపుతో బిఆర్ఎస్ పార్టీ నేతలు అర్హత లేని వ్యక్తులతో ప్రెస్‌మీట్‌లు పెట్టించి, ఒడితల ప్రణవ్‌ను విమర్శించే స్థాయికి ఎదిగారంటే దిలీప్ నీ బ్లాక్ మెయిల్ అక్రమ దందాలకు ఇక ఫుల్‌స్టాఫ్ పెట్టే రోజులు దగ్గరలో ఉన్నాయని కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు సందమల్ల నరేష్ సోమవారం హుజురాబాద్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆగ్రహం వ్యక్తం చేసారు. బిఆర్ఎస్ పార్టీ నాయకుడు దిలీప్ కాళ్లు అరిగిపోయేలా కాంగ్రెస్‌లో చేర్చుకోమని ప్రణవ్‌బాబు చుట్టు తిరిగిన జమ్మికుంట ప్రజలు అంగీకరించకపోవడంతో ఆయనను పక్కనపెట్టడం జరిగిందని, ఆ అక్కసును దృష్టిలో పెట్టుకుని, సోషల్ మీడియా వేదికగా తప్పుడు కూతలు కూస్తున్నారని సందమల్ల నరేష్ తీవ్రంగా విరుచుకుపడ్డారు. విలేకరుల సమావేశంలో సందమల్ల మాట్లాడుతూ తన సోదరి మున్సిపల్ కౌన్సిలర్ పదవి అడ్డుపెట్టుకుని అక్రమ దందాలు చేసే దిలీప్ ప్రణవ్‌ను విమర్శించే నైతిక స్థాయి నీకు ఉందా..? అంటూ సందమల్ల సూటిగా ప్రశ్నించారు. హుజురాబాద్ నియోజకవర్గంలో, జమ్మికుంట పట్టణంలో వసూలు చేసిన సొమ్ము ఆధారాలతో యుక్తంగా బయటపెట్టే రోజులు దగ్గరలో ఉన్నాయని విలేకరుల సమావేశంలో వెల్లడించారు. సెటిల్‌మెంట్‌తో డబ్బులు గుంజుతూ గురువుతగ్గ శిష్యునిగా జీవితం గడుపుతున్నాడని సందమల్ల అన్నారు. దిలీప్ పార్లమెంట్ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీలో చేరడానికి సిద్ధమైతే అతని ప్రవర్తన వల్ల పార్టీ తిరస్కరించిందని సందమల్ల పేర్కొన్నారు. జమ్మికుంట అంగడి టెండర్‌లో 30లక్షల 3వేల రూపాయల ప్రభుత్వ సొమ్మును కాజేస్తే.. ఒఎస్‌నెంబర్ 59/2017 కింద దిలీప్‌పై కేసు నమోదు చేసింది నిజంకాదా..? అని నరేష్ ప్రశ్నించారు. ప్రణవ్ ఏ బ్లాక్‌మెయిలర్‌లను, ఏ వసూలు రాజాలను చూసి, రాజకీయ ఓనమాలు నేర్చుకోవల్సిన అవసరంలేదని ఆయన పుట్టుక రాజకీయ కుటుంబంలోనే మొదలైందని, పబ్బం గడుపుకునే పగటిబాగుతులు కొత్త రాజకీయాలు నేర్చుకుంటారని సందమల్ల నరేష్ హితవు పలికారు. ప్రభాతవార్త అడిగిన పలు ప్రశ్నలకు సందమల్ల మాట్లాడుతూ రాజకీయాలు పుట్టిందే ప్రణవ్ ఇంట్లో అని, ఆ విషయాన్ని బిఆర్ఎస్ నేతలు మర్చిపోకు డదన్నారు. హుజురాబాద్ నియోజక వర్గంలో అన్ని రాజకీయ పార్టీల నేతలను జమ్మికుంట గాంధీచౌక్ వద్ద గానీ, హుజురాబాద్ అంబేద్కర్ చౌక్ వద్దగానీ నిలబడి ప్రజలను ప్రశ్నిస్తే ఎవరు రాజకీయాల్లోకి వచ్చి బ్లాక్ మెయిల్ చేసి డబ్బు సంపాదిస్తున్నారో.. నియోజకవర్గ ప్రజలు చెబుతారని సందమల్ల అన్నారు. చేయి చాపిన వారికి ప్రణవ్‌కు చేతిలో అన్నం పెట్టడమే తెలుసుకానీ, చీటింగ్ రాజకీయాలు రావన్నారు. దిలీప్ స్థాయిని మర్చి దిగజారుడు మాటలు మాట్లాడవద్దని హెచ్చరించారు. ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి అనుచరులు ఏ విషయం మీదనైన రాజకీయ విమర్శాత్మకమైన, ప్రజాస్వామ్య బద్ధమైన రీతిలో మాట్లాడలే తప్ప.. చిల్లర మాటలు అసత్య ఆరోపణలు, అనుచిత వ్యాఖ్యలు చేస్తే.. నాలుకచీరి బట్టలు ఊడదీసి కొడుతామని యువజన కాంగ్రెస్ నేతలు సందమల్ల నరేష్, సందమల్ల బాబులు హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ దుబాసి బాబు, కాంగ్రెస్ నేతలు బత్తిని రవీందర్ గౌడ్, బండ నవీన్, ముక్క రవితేజ, కెఆర్ భిక్షపతిలతో పాటు పలువురు కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.




# హుజూరాబాద్ వార్త



# కప్పతల్లి.. కప్పతల్లి.. కడివేడు నీళ్లు.. వానలు కురవాలి.. వానదేవుడా..

### పల్లెల్లో కప్పతల్లి ఆటలు.. శివునికి పూజలు..

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** వరుణదేవుని కరుణ కోసం వర్షాలు కురవాలని జూన్ నెల మొదటి వారం నుండి ఇప్పటి వరకు పల్లెల్లో రైతన్నలు దుక్కులు దున్నుకొని, ముందు మురిపించిన ఆ రెండు చిన్న వానలకు కొట్లాది రూపాయల పత్తి విత్తనాలు బ్లాక్‌లో కొనుగోలు చేసి,



నెలలో వేసిన విత్తనాలు కొన్ని పొట్టిపోయాయి. మరికొన్ని మొలకెత్తి మాడిపోయాయి. అయిన రైతులు గుండె ధైర్యంతో నీళ్ల పోసుకుంటూ, గింజలు పెట్టుకుంటూ, మొలిచిన మొక్కలకు బిందెలతో నీళ్ల పోస్తూ పంటలను రక్షించుకుంటున్నారు. వర్షాకాలం మొదలై 45రోజులు దాటిన నెల తడవలేదు. భూమిలోని (ఆగడు) వేడి ఈరోజు వరకు పోలేదు. ఇంక పల్లెల్లో కూలర్‌లు, ఫ్యాన్‌లు రికం లేకుండా తిరుగుతూనే ఉన్నాయి. వానదేవుని మీద ఒక దిక్కు కోపంతో, మరోక దిక్కు గంపెడు ఆశతో మొగులుకేసి ఎదురుచూస్తూ, పల్లెల్లో రైతులు, రైతుబిడ్డలు కప్పతల్లి ఆటలు ఆడుతున్నారు. ఎక్కడ చూసిన గ్రామాలలో కప్పతల్లి ఆటలు శివాలయాలలో ఆ పరమశివునికి జలాభిషేకాలు చేస్తున్నారు. అయిన వరుణదేవుడు మేఘాలకు రారాజైన ఇంద్రుడు భూలోకంపై కరుణ చూపడంలేదు. పరమశివుడు ఆజ్ఞాపిస్తే.. గంగోత్రి నుండి ఆ గంగదేవి శివుని జటజూటం నుండి వరదలైపారుతుంది అంటూ రైతులు వాపోతున్నారు. గ్రామాలలో వేసవికాలాన్ని మరిపిస్తూ, మండుతున్న ఎండలో పల్లె ప్రజలు రోకలిబండకు మంచి కప్పలను కట్టుకుని, పాటలు పాడుకుంటూ ఇల్లులు తిరుగుతూ, కప్పలకు జలాభిషేకం చేపిస్తున్నారు. అలాంటిదే సోమవారం వీణవంక మండల కేంద్రంలో రైతులు డప్పు చప్పుళ్లతో వరుణదేవుని పాటలు కప్పతల్లి.. కప్పతల్లి.. కడివేడు నీళ్లు.. అంటూ పాటలు పాడుతూ వీధుల్లో గంటలపాటు తిరగారు. జమ్మికుంట, హుజురాబాద్, కమలాపూర్, మర్రపల్లిగూడెం, ఇల్లందకుంట, చెల్పూర్ శివాలయాలలో ఆ పరమశివునికి వర్షాలు కురవాలని ప్రత్యేక జలాభిషేకాలు చేస్తున్నారు. ఇప్పటి వరకు ఉగాది పండుగనాడు వర్షాల గురించి జ్యోతిష్కులు చెప్పిన విధంగా ఏ ఒక్క వర్షం హుజురాబాద్ పాత తాలుకా పరిధిలో పడకపోవడం, వాతవారణ శాఖ అధికారులు నిత్యం ఇదిగో నాయనా పులివచ్చే.. అదిగో నాయన పులివచ్చే అంటూ మేఘావృతామవుతాయని, భారీ వర్షాలు కురుస్తాయని వారు చెబుతున్న జ్యోతిష్యాలకు శాస్త్రీయ పరమైన మాటలకు ఎక్కడ కూడా పొంతన లేకుండా పోయింది. పొద్దంత మండే ఎండలు.. తెల్లవార్లు చంద్రుని వెన్నెల వెలుగులు.. ఒక వరుణ దేవుడైన కరుణించాలి. శ్రీరాం సాగర్ డ్యాం నిండి ఈ ప్రాంత పంటపొలాలు సస్యశామలం కావాలని రైతులు కళ్లల్లో వత్తులు వేసుకుని ఎదురుచూస్తున్నారు.

# జమ్మికుంట రైల్వే స్టేషన్‌ను సందర్శించిన..జిల్లా బిజెపి అధ్యక్షుడు కృష్ణారెడ్డి

### స్టేషన్‌లో సమస్యలు పరిష్కారిస్తాం..

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాద్ డివిజన్‌లో ఖాజీపేట-బలార్షా సెక్షన్‌ల మధ్య అతిపెద్ద ఆదాయం చేకూర్చే రైల్వేస్టేషన్‌లలో రామగుండం రైల్వేస్టేషన్ మొదటి స్థానం ఉండగా, జమ్మికుంట రైల్వే స్టేషన్ రెండోవ స్థానంలో ఉంది. ఆదాయంలో గొప్పగా ఉన్న ప్రయాణికులకు సౌకర్యాలు కల్పించడంలో రైల్వేశాఖ విఫలమవుతుంది. ఈ స్టేషన్ సమస్యలపై కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ దృష్టికి పలు వినతి పత్రాలు పోగా, ఆయన ఆధేశాలతో సోమవారం కరీంనగర్ జిల్లా బిజెపి అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, ఇతర నాయకులు రైల్వే స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి రైల్వేస్టేషన్‌లోని పలువురు రైల్వే అధికారులతో పలు విషయాలపై సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రయాణికులు పడుతున్న అగచాట్లను, ఇబ్బందులను అదిగమించడానికి చేపట్టవల్సిన అభివృద్ధి పనులపై కృష్ణారెడ్డి నివేదిక రాసుకున్నారు. రైల్వేస్టేషన్‌లలో ఉన్న ప్రయాణికులతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైల్వే అధికారులు చెప్పిన అనేక



అంశాలను పరిగణలోకి తీసుకున్న కృష్ణారెడ్డి కేంద్ర మంత్రి బండి సంజయ్ దృష్టికి తీసుకెళ్తానని కృష్ణారెడ్డి విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జమ్మికుంట రైల్వేస్టేషన్ నుండి నిత్యం న్యూఢిల్లీవైపు ఎన్ని రైళ్లు ప్రయాణిస్తు ఉంటాయి. అదేవిధంగా సికింద్రాబాద్, విజయవాడ వైపు ఎన్ని రైళ్లు ప్రయాణిస్తుంటాయి. జమ్మికుంట రైల్వేస్టేషన్‌లో ఎన్ని రైళ్లు హాల్టింగ్ అవుతాయి. నిత్యం ఎన్ని వందలమంది ప్రయాణికులు ఇక్కడి నుండి ప్రయాణి స్తుంటారు. నెలవారి ఆదాయం, అనేక అంశాలను కృష్ణారెడ్డి మంత్రి దృష్టికి తీసుకెళ్తానన్నారు. జమ్మికుంట రైల్వేస్టేషన్‌ను కరీంనగర్ రైల్వేస్టేషన్ స్థాయిలో తీర్చిదిద్దే స్థాయిలో చర్యలు తీసుకుంటామన్నారు. రైల్వేశాఖ ప్రవేశపెట్టిన అమృత్ భారత్ రైల్వేస్టేషన్‌లో భాగంగా మోడల్ రైల్వేస్టేషన్‌గా ఆధునికరించడానికి చర్యలు తీసుకుంటామని ప్రయాణికులకు మరిన్ని మెరుగైన సౌకర్యాలు కల్పించే విషయంలో రైల్వే ఫుట్‌ఓవర్ బ్రిడ్జిని కొత్తపల్లి వైపు పొడగింపు, స్టేషన్‌లో ఇరువైపుల లిఫ్ట్, హైలెవల్ ఫ్లాట్ ఫాం నిర్మాణం, మరిన్ని ముఖ్యమైన ఎక్స్‌ప్రెస్ రైళ్లు జమ్మికుంట రైల్వేస్టేషన్‌లో హాల్టింగ్ అయ్యే విధంగా కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్ చర్యలు తీసుకున్నారని కృష్ణారెడ్డి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట జమ్మికుంట పట్టణ బిజెపి అధ్యక్షుడు కొలకాని రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్‌రెడ్డి, ఎర్రబెల్లి సంపత్ రావు, సంపెల్లి సంపత్‌రావు, శీలం శ్రీనివాస్, ఆకుల రాజేందర్, జీడి మల్లేష్, తూర్పాటి రాజు, ర్యాకం శ్రీనివాస్, ఎదులా పూరం అశోక్, బచ్చు శివకుమార్, యాంసాని సమ్మయ్య, ఇటుకల స్వరూప, నిరూపరాణి, కెస స్వరూప, రాకేష్ ఠాకూర్, కొమ్ము అశోక్‌లతో పాటు పలువురు బిజెపి జిల్లా, మండల స్థాయి నాయకులు పాల్గొన్నారు.

# వృత్తి శిక్షణతో పాటు.. జిఎస్ఆర్ ఐటిఐలో.. ఉద్యోగ అవకాశాలు..

### వరుణ్ మోటర్స్.. ఆధ్వర్యంలో ప్లేస్‌మెంట్స్ నిర్వహించిన యాజమాన్యం

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో గత 30సంవత్సరాలుగా వృత్తి శిక్షణలో జిఎస్ఆర్ ఐటిఐ వేలాది మంది విద్యార్థులకు జీవనోపాధికి మార్గాలను చూపించింది. 1980 దశకంలో ఆనాడు పెద్దపల్లి, వరంగల్, హైద్రాబాద్, కరీంనగర్ పట్టణాలలో వృత్తి శిక్షణ ఐటిఐ కోర్సులకు బిటెక్ చదువులకన్న అధికంగా ఆధారాణ ఉండేది. అలంటిది గత కొన్ని సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ చూసిన విద్యార్థి లోకం వృత్తి శిక్షన అభ్యసించడానికి ఎక్కువగా మక్కువ చూపుతున్నారు. మారుతున్న విద్యావ్యవస్థకు అనుగుణంగా జిఎస్ఆర్ ఐటిఐ యాజమాన్యం ముష్కే వీరరాజు ప్రభుత్వ నిబంధనలకు లోబడి లక్షలాది రూపాయల ఖర్చుతో శిక్షణకు సంబంధించిన పరికరాలను సమకూర్చడంతో జిఎస్ఆర్ ఐటిఐవైపు విద్యార్థులు, తల్లిదండ్రులు వృత్తి శిక్షణవైపు గత కొన్ని సంవత్సరాలుగా ఎక్కువగా మొగ్గు చూపుతున్నారు. జిఎస్ఆర్ ఐటిఐలో ఎలక్ట్రిషన్, ఫిట్టర్, డిజీల్ మెకానిక్ విభాగంలో చక్కటి శిక్షణ పొందిన విద్యార్థులను సోమవారం హైద్రాబాద్ నగరానికి చెందిన ప్రముఖ కంపెనీల ఆధ్వర్యంలో ప్లేస్‌మెంట్‌కు ఇంటర్వ్యూలు జరగగా, వరుణ్ మోటర్స్ వారి ఆధ్వర్యంలో వందలాది మంది విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందని పాఠశాల ప్రిన్సిపల్ ముష్కే వీరరాజు తెలిపారు. వరుణ్ మోటర్స్‌లో ఉద్యోగ అవకాశం పొందిన విద్యార్థులకు మంచి వేతనంతో కూడిన ఉద్యోగాలు లభించాయని వీరరాజు హర్షం వ్యక్తం చేసారు. వృత్తి శిక్షణ మీద మక్కువ ఉన్నటువంటి విద్యార్థినీ, విద్యార్థులు ప్రభుత్వ పరంగా జిఎస్ఆర్ ఐటిఐలో అడ్మిషన్‌లు పొంది, వారికి నచ్చిన కోర్సును ఇష్టంతో కష్టపడి చదివి కోర్సును పూర్తి చేసుకుంటే ప్రధాన కంపెనీలు ఇక్కడికే వచ్చి నైపుణ్యత ఉన్న విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తుందని ఆయన అన్నారు. పరిసర ప్రాంతాల విద్యార్థినీ, విద్యార్థులు ఈ సదావకాశాలను అందిపుచ్చుకోవాలని వరుణ్ మోటర్స్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ హెచ్ఆర్ క్రాంతికుమార్ విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్స్ రవీందర్‌రెడ్డి, రంజీత్, శైలజ, శ్రీనివాస్, శివప్రసాద్, హరీష్, విద్యాసాగర్, మధుకర్‌తో పాటు అధిక సంఖ్యలో విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొనారు.





# ఇబ్రహీంకుంట ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలి

## కలెక్టరేట్ వద్ద వివిధ సంఘాల నాయకుల ధర్నా

పెద్దపల్లి, ప్రభాతవార్త:

ఇబ్రహీంకుంట ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలని వివిధ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఇబ్రహీంకుంట (పోచమ్మ కుంట)లోని అక్రమ కట్టడాలను ఆపాలని, అక్రమ పట్టాలను నిలిపివేయాలని, కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని కలెక్టరేట్ ముందు కమాన్‌పూర్ దళిత రైతులు ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టర్‌కు వినతి అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సీపల్లి రవీందర్, ఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షులు కుక్క రవీందర్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆర్ల సందీప్ మాట్లాడారు. కమాన్ పూర్ మండల కేంద్రంలోని 247సర్వే నంబర్ గల ఇబ్రహీం కుంట అలియాస్ పోచమ్మ కుంటను కొంతమంది అక్రమ దారులు అక్రమంగా పట్టా చేసుకోవడం జరిగిందని, అదే విధంగా అదే పోచమ్మ కుంటకు సంబంధించిన కుంట శిఖం భూమిని ఇనగంటి భాస్కర్ రావు అనే వ్యక్తి అక్రమంగా ఆక్రమించి, అక్రమ కట్టడాలు నిర్వహించడం జరుగుతుందని, ఈ అక్రమ కట్టడాల వల్ల కుంట కింద ఉన్న రైతులకు నష్టం జరుగుతుందని, ఈ అక్రమ కట్టడాలు ఆపివేసి కుంట కింద ఉన్న రైతులకు



న్యాయం చేయాలని కమాన్‌పూర్ మండల తహసీల్దార్‌కు, ఆర్‌డిఓకు వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ అతనిపై చర్యలు తీసుకోవడం లేదని, దళితులు, రైతులు వెళ్లి అడిగిన ప్రతి సారి ఏదో ఒక కుంటి సాకులు చెప్తూ నిరక్ష ్యం వహిస్తున్నారని అన్నారు. కలెక్టర్ చొరవ తీసుకొని న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అరవింద్, శంకర్, చిప్పకుర్తి శివలింగం, కల్వల లక్ష్మణ్, చిప్పకుర్తి శంకర్, ఆరెల్లి శ్రీనివాస్, చిప్పకుర్తి చంద్రయ్య, ఈదునూరి యాదగిరి, కాంపెల్లి నర్సయ్య, కాంపెల్లి తిరుపతి, ఈదునూరి ఎల్లయ్య తదితరులున్నారు.

# అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండిరగ్‌లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఓదెల మండలం పోత్కపల్లి గ్రామానికి చెందిన ఆర్. తిరుపతి కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని పందిళ్ళ గ్రామ శివారులో ఉన్న చిన్న కుంట చెరువు శిఖం భూమి కొందరు గ్రామస్తులు కబ్జా చేసి వారి పేరు నమోదు చేసుకొని అక్రమంగా అమ్ముకుంటున్నారని, పందిళ్ళ శిఖం భూమి పరిశీలించి వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కాల్వ శ్రీరాంపూర్ కు రాస్తూ విచారణ చేపట్టి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పాలకుర్తి మండలం బామ్లా నాయక్ తండ గ్రామం మాజీ సర్పంచ్ గ్రామస్తులు తమ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద లబ్ధిదారుల జాబితా విడుదల చేయలేదని, గ్రామానికి సంబంధించిన అర్హుల జాబితా విడుదల చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా సంబంధిత అధికారులకు రాస్తూ పరిశీలించి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. సుల్తానాబాద్ మండలం కందునూరిపల్లి గ్రామానికి చెందిన జి. సదయ్య తాను దివ్యాంగుడినని తనకు గతంలో అంత్యోదయ బియ్యం కార్డు ఉండేదని 30 కోట్ల బియ్యం వచ్చేదని ప్రస్తుతం రావడం లేదని, తనకు 30 కేజీల అంజి ఉదయ కార్డు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ విచారించి అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 16న పెద్దపల్లికి మంత్రుల రాక

### సభ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే

పెద్దపల్లి, ప్రభాతవార్త:



ఈ నెల 16న పెద్దపల్లిలో జరుగనున్న ఇందిరా మహిళా శక్తి సంబురాలకు మంత్రులు సీతక్క, తుమ్మల నాగేశ్వర్‌రావు, శ్రీధర్‌భాబు రానున్నారని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు తెలిపారు. మంత్రుల రాక సందర్భంగా పెద్దపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో సభ ఏర్పాట్లను స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ గంగయ్య, మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, న్యాయవాది ఉప్పు రాజ్, బొడ్డుపల్లి శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ నాయకులు సునీల్, దొడ్డుపల్లి జగదీష్, మాజీ కౌన్సిలర్లు అమ్రేష్, శ్రీకాంత్ తదితరులున్నారు.

## సినీ నటుడు కోట శ్రీనివాస రావుకు నివాళి

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



మాజీ ఎమ్మెల్యే, సినీ నటుడు పద్మశ్రీ కోట శ్రీనివాస రావుకు యైటింక్లయిన్‌కాలనీలోని బిఎంఎస్ కార్యాలయంలో బిజెపి యైటింక్లయిన్ కాలనీ మండల అధ్యక్షుడు ఆకుల శశి కుమార్ ఆధ్వర్యంలో సోమవారం ఘన నివాళి అర్పించారు. కోట శ్రీనివాస రావు 750కిపైగా సినిమాల్లో నటించిన గొప్ప విలక్షన నటుడదని, ఇలాంటి మహా నటుడుని కొల్పోవడం సినీ పరిశ్రమకు తీరని లోటని, వారి కుటుంబానికి బిజెపి పక్షాన సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మూకిరి రాజు, ఎస్‌కె పాషా, పొట్ల వెంకటేష్, దాసరి శ్రీనివాస్, ఆకుల కుమార్, దూడపాక కుమార్, గంధం శంకర్, మండ సాయి ప్రణీత్, అంకం కుమార్, చిట్టిపల్లి నాగేంద్ర తదితరులున్నారు.

## పారుపల్లిని సందర్శించిన డిఎల్‌పిఓ

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలంలోని పారుపల్లిని మంథని డిఎల్‌పిఓ సోమవారం సందర్శించారు. గ్రామాల్లోని వీధుల్లో పర్యటిస్తూ పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉంటుందని, ప్రతీ ఒక్కరూ చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. సెగ్రిగేషన్ షడ్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యదర్శికి పచ్చదనం, పరిశుభ్రతపై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో



ఎంపిడిఓ సురేష్, ఎంపిఓ, గ్రామ పంచాయతీ కార్యదర్శి ఉన్నారు.




## స్వీట్ల పంపిణీ

గోదావరిఖని, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 42శాతం బిసి రిజర్వేషన్ ఆర్డినెన్స్ జారీ చేసిన సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేస్తూ సింగరేణి బిసి ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వీట్ల పంపిణీ చేపట్టారు. సింగరేణి ఆర్జీ 1లోని అన్ని గనులు, డిపార్ట్‌మెంట్లపై సోమవారం స్వీట్లు పంపిణీ చేసి సంబురాలు జరిపారు. సింగరేణి బిసి ఎంప్లాయిస్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ వూట్ల దేవాచారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జీఎం ఆఫీస్ బిసి ఫిట్ సెక్రెటరీ పల్లె అంజయ్య, ఆర్జీ 1 ఏరియా మహిళ వైస్ ప్రెసిడెంట్ భాష బోయిన పద్మ, జీఎం ఆఫీస్ ఎఐటియుసి ఫిట్ సెక్రెటరీ ఇజ్జగిరి రాజు, నాగేశ్వర చారి, ఎం.రమేష్, సురేష్, మహ్మద్, సత్యనారాయణ, పర్సనల్, అకౌంట్స్, ఆడిట్ డిపార్ట్మెంట్‌లు, అన్ని విభాగాల ఉద్యోగులు పాల్గొన్నారు.

## జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు దరఖాస్తు గడువు పొడగింపు

**● జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి**

పెద్దపల్లి, ప్రభాతవార్త:

జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని, 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి అందించనున్న జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు దరఖాస్తు గడువు జూలై 17 వరకు పొడగించడం జరిగిందని జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు 2025-26 విద్యా సంవత్సరమునకు గాను జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందుటకై వెబ్‌సైట్‌లో నమోదు చేసుకొని, 3 ప్రతిపాదనలను సంబంధిత ధృవ పత్రాలతో జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం, పెద్దపల్లిలో సమర్పించాలని సూచించారు.

## స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం

కమలాపూర్, ప్రభాత వార్త:



కమలాపూర్ మండల కేంద్రానికి చెందిన కలకోటి రాజేందర్ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. ఆయన మరణానికి సోమవారం ఆయన చిన్ననాటి పదవ తరగతి 1996-97 విద్యా సంవత్సరం స్నేహితులు నివాళులు అర్పించారు. వారు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అంతే కాకుండా వారు కుటుంబ సభ్యులకు రూ. 22,300 ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా రాజేందర్ స్నేహితులు ఆయన జ్ఞాపకాలను గుర్తు చేసుకుని ఆయన మరణం తమకు తీరని లోటని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వారి చిన్ననాటి పదవ తరగతి స్నేహితులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# చొప్పదండి వార్త



# స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థుల విజయానికి పాటుపడాలి

### చొప్పదండి మాజీ ఎమ్మెల్యే రవిశంకర్

**మల్యాల, ప్రభాతవార్త** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బి ఆర్ ఎస్ అభ్యర్థులు తమ సత్తా చాటాలని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ అన్నారు, సోమవారం మల్యాల మండలం ముత్యంపేటలో ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు, కెసిఆర్ పాలనలో రైతులకు 11 సార్లు రైతుబంధు ద్వారా దాదాపు 70 వేల కోట్ల రూపాయలు, రైతు బీమా, 24 గంటల ఉచిత విద్యుత్తు, సకాలంలో ఎరువులు, విత్తనాలు, కళ్యాణ లక్ష్మి, ఆసరా పెన్షన్లు అందించడమే కాకుండా అన్ని గ్రామాలలో అభివృద్ధి పథంలో నడిపించామని పేర్కొన్నారు, ఈ సందర్భంగా ముత్యంపేటలోనే గ్రామపంచాయతీ సొంత భవన నిర్మాణంతో పాటు పల్లె దవాఖాన ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు, టిఆర్ఎస్ చేసిన అభివృద్ధి పనులు తప్ప అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ చేసింది ఏమీ లేదన్నారు, ఆరు గ్యారెంటీలు అమలులో విఫలమయ్యారని, నాణ్యమైన కరెంటు లేదని రైతులకు ఎరువులు అందడం లేదని, వరద కాలువలో నీళ్లు లేక రైతులు ఆందోళన చెందుతున్నారని మాజీ ఎమ్మెల్యే విమర్శించారు, రాబోయే స్థానిక ఎన్నికల్లో కేసీఆర్ హయంలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి, ఎన్నికల్లో రిజర్వేషన్ ఏది వచ్చిన, పార్టీ సూచించిన అభ్యర్థి విజయానికి కలిసికట్టుగా వార్డు మెంబర్ నుండి మండల



స్థాయిలో ఎంపీటీసీ ఎంపీపీ జిల్లా స్థాయిలో జడ్పిటిసి జడ్పీ చైర్మన్ వరకు బీఆర్ఎస్ అభ్యర్థులు విజయం సాధించి పార్టీ జెండా ఎగర వేసేందుకు పార్టీ శ్రేణులు కృషి చేయాలని కోరారు, కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు జనగం శ్రీనివాస్, మాది కోఆప్షన్ సభ్యులు హజార్, మాజీ ఎంపీపీ శ్రీలత, ముత్యంపేట మాజీ సర్పంచ్ బద్దం తిరుపతిరెడ్డి, ఉపసర్పంచ్ కొండ బత్తిని త్రినాథ్, గ్రామ శాఖ అధ్యక్షులు గుర్రం మల్లేశం , సింగల్ రెండో చైర్మన్లు సాగర్ రావు, మధుసూదన్ రావు, బద్దం తిరుపతిరెడ్డి, ఎడవల్లి అశోక్, బద్దం రామచంద్ర రెడ్డి ,కాటిపల్లి స్వామి రెడ్డి, సంత మోహన్ రెడ్డి, దుమ్మపోచయ, బుర్ర అంజయ్య పాల్గొన్నారు

## పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన కరీంనగర్ అడిషనల్ డీసిపి భీమ్ రావ్

*గంగాధర,ప్రభాత వార్త..*



గంగాధర మండల పోలీస్ స్టేషన్ ను కరీంనగర్ అడిషనల్ డీసిపి భీమ్ రావ్ సోమవారం రోజున తనిఖీ చేసారు. పోలీస్ స్టేషన్ భవనాన్ని పరిశీలించారు. భవనం నిర్మించిన భూమి యొక్క వివరాలు, స్టేషన్ లో పట్టుకున్న వాహనాలు వాటి వివరాలు, ప్రమాదానికీ గురైన వాహనాల వివరాలు, పోలీస్ స్టేషన్ లో అమలు చేస్తున్న 5ఎస్ విధానం ,స్టేషన్ రికార్డుల గురించి అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ లో ఉన్న క్వార్టర్స్ ఉపయోగంలో ఉన్నాయా లేదా అనే వివరాలు, పోలీస్ స్టేషన్ కి నీటి సరఫరా, కరెంటు సరఫరా, సిసిటీవిల పనితీరు, మొక్కల పెంపకం, స్టేషన్ కి కేటాయించిన ప్రాపర్టీ వివరాలు, పోలీసు వాహనాల పనితీరు, స్టేషన్ పరిసరాలు తనిఖీ చేశారు. ఈ తనిఖీలలో గంగాధర ఎస్ ఐ వంశీ క్రిష్ణ, ఆర్ ఎస్ ఐ తిరుపతి, ఏ ఎస్ ఐ లు మల్లేశం, భగవాన్ రెడ్డి మరియు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు ట్రాక్ సూట్లు (స్పోర్ట్స్) యూనిఫారంలు అందజేత

*గంగాధర,ప్రభాత వార్త..*

బిజెపి నాయకులు క్రీస్తు శేషులు పేరుక మల్ల రెడ్డి జ్ఞాపకార్ధంగా వారి కుమారుడు పేరుక శ్రావణ్ కుమార్ సోమవారం రోజున గర్శకుర్తి గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ట్రాక్ సూట్లు స్పోర్ట్స్ యూనిఫారంలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అసెంబ్లీ కన్వీనర్ పేరుక శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ నాన్నగారు పేరుక మల్లారెడ్డి రాజకీయంగా ఆయన చేసిన సేవలు కార్యక్రమాలు పేద ప్రజల పట్ల వారికి ఉన్న సేవాభావం మనందరికీ ప్రేమగా నిలుస్తుంది నాన్నగారి ఆశయాలను కొనసాగించాలని ఉద్దేశంతో సేవా కార్యక్రమంలో పాల్గొంటు న్నాము. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యా యులు శ్యాం కుమార్, బీజేపీ నాయకులు కోలా అశోక్, చిందం ఆంజ నేయులు, దయ్యాల ప్రణయ్, తుమ్ కరుణాకర్, కొలిపాక తిరుపతి, శ్రీకాంత్, శ్రీనివాస్, బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## దివ్యాంగుడికి రూ, 50 వేల చెక్కును అందజేసిన ఎమ్మెల్యే

*మల్యాల, ప్రభాతవార్త*



మల్యాల మండలం తాటిపల్లి గ్రామానికి చెందిన దివ్యాంగుడైన అట్ల రాముకు ఆర్థిక పునరావాసం కై ప్రభుత్వం మంజూరు చేసిన రూ,50 వేల చెక్కును సోమవారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అందజేశారు, కార్య క్రమంలో జగిత్యాల జిల్లా సంక్షేమ అధికారి నరేష్, మల్యాల వ్యవ సాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్, అంగన్వాడి సూపర్వైజర్ పవిత్ర, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంగ ఆనందరెడ్డి, నాయకులు మేక లక్ష్మణ్, బండి రవి గౌడ్, మర్రి రాజేశం పాల్గొన్నారు

## జాతీయస్థాయి టెన్నిస్ క్రికెట్ టోర్నమెంట్లో ఘన విజయం సాధించిన వాగ్దేవి విద్యార్థులు

*మల్యాల, ప్రభాతవార్త*



మల్యాల మండల కేంద్రంలోని శ్రీ వాగ్దేవి హై స్కూల్ విద్యార్థులు జాతీయ స్థాయిలో జరిగిన టెన్నిస్, క్రికెట్ టోర్నమెంట్లో ఘనవిజయం సాధించారు, వాగ్దేవి పాఠశాల చెందిన విద్యార్థులు విగ్నేష్ ,జేమ్స్, ఆర్యన్, గౌతమ్, మాధవ్ లు జూన్ 20,21,22 తేదీలలో జరిగిన రాష్ట్రస్థాయి టెన్నిస్ క్రికెట్ పోటీల్లో ఎంపికై ఈ నెల 11,12,13 తేదీలలో జాతీయస్థాయిలో ఆంధ్రప్రదేశ్ లోని బాపట్లలో జరిగిన సౌత్ జోన్ టెన్నిస్ క్రికెట్ అండర్ 14 అండర్ 17 లో పాల్గొని, తెలంగాణ ఆంధ్రప్రదేశ్ తమిళనాడు కర్ణాటక పాండిచ్చేరి జాతీయ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ లో అండర్ 14 ఆంధ్ర ప్రదేశ్ పైన అండర్ 17 తమిళనాడు పైన ఘనవిజయం సాధించారు, ఈ సందర్భంగా పాఠశాలలకు చెందిన విద్యార్థులను జాతీయస్థాయిలో ఘన విజయం సాధించడం పట్ల పాఠశాల కరస్పాండెంట్ పోకల నరేష్ సోమవారం జరిగిన కార్యక్రమంలో అభినందించారు, విద్యార్థులకు కోచ్ గా వ్యవహరించిన వ్యాయామ ఉపాధ్యాయుడు అక్షయ్ కుమార్ ని కూడా ఈ సందర్భంగా సన్మానించారు,

## ఉత్తమ సహకార సంఘముగా సింగిల్ విండోకు అవార్డు

*చొప్పదండి ప్రభాతవార్త,*

పట్టణంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘానికి నాబార్డ్ 44 వార్షికోత్సవం సందర్భంగా ఉత్తమ సహకార సంఘంగా ఎంపిక అయింది పనితీరులో ఈ అవార్డును ప్రధానం చేయనున్నారు ఈ అవార్డ్ ను హైదరాబాద్ లో నిర్వహించేనాబార్డ్ 44 వ వార్షికోత్సవం అవార్డు ల కార్యక్రమంలో వ్యవసాయ సహకార శాఖా మంత్రితుమ్మల నాగేశ్వర్ రావు వార్డును ప్రధానం చేయనున్నారు ఈ మేరకు సొసైటీ అధ్యక్షులు వెల్మ మల్లారెడ్డి కార్యదర్శి కళ్ళెం తిరుపతి రెడ్డి అవార్డునుఅందుకోనున్నారు. చొప్పదండి సొసైటీకి ఈ అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందని జిల్లా సహకార కేంద్ర బ్యాంకు సీఈవో సత్యనారాయణ రావు తెలిపారు. జిల్లా సహకార అధికారి రామానుజాచార్యులు సంఘ పాలకవర్గాన్ని సిబ్బందిని అభినందించారు. పాలకవర్గం సమష్టిగా సభ్యుల అవసరాలకు తగ్గట్టుగా తగు నిర్ణయాలు తీసుకొని, వాటిని సిబ్బంది ద్వారా అమలు పరిచి సంఘం ఈ స్థాయిలో నిలవడానికి ఎంతో కృషిచేస్తున్నారని మెచ్చుకున్నారు. సిబ్బందిని అభినందించారు.

## కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో గోరింటాకు సంబరాలు

*చొప్పదండి ప్రభాతవార్త,*



పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో విద్యార్థులు గోరింటాకు సంబరాలను ఘనంగా నిర్వహించుకున్నారు ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి మాట్లాడుతూ గోరింటాకు విశిష్టతను విద్యార్థులకు వివరించారు ఆషాడ మాసంలో గోరింటాకు మహిళలు పెట్టుకోవడం వలన ఎన్నో సమస్యలకు పరిష్కారం మార్గాలు ఉంటాయని తెలిపారు దీనిని ప్రతి మహిళ ఆచరించాలని కోరారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి మేడి సంబయ్య గౌడ్ పాఠశాల ప్రిన్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

## ఉద్దీపన పాఠశాలను సందర్శించిన మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి

*ప్రభాతవార్త నకిరేకల్ జులై 14*

నల్గొండ జిల్లా నకిరేకల్ పట్టణంలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆధ్వర్యంలో నర్సరీ నుండి సెవెంత్ క్లాస్ వరకు ఉచిత ఇంగ్లీష్ మీడియం విద్యను అందిస్తున్న ఉద్దీపన వివియం పాఠశాలను మాజీ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి సందర్శించారు, ఉపాధ్యాయులతో విద్యార్థు లతో ప్రత్యేకంగా ఆయన మాట్లాడారు, ఉపాధ్యాయులకు విద్యార్థులకు సలహాలు సూచనలు అందించారు, తరగతి గదులను పాఠశాల పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులను ప్రశ్నలు అడిగారు, సమాధానాలు చెప్పడంతో సంతోషం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే వేముల వీరేశం మంచి సంకల్పంతో ఉద్దీపన ఫౌండేషన్ స్థాపించి సేవా కార్యక్రమాలు అందించడం హర్షించదగ్గ విషయమని అలుగుబెల్లి నర్సిరెడ్డి గారు తెలిపారు. 300 మంది విద్యార్థులకు ఉచితంగా విద్యను అందించడంతోపాటు భోజన వసతి ఏర్పాటు చేయడం గొప్ప విషయమని ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో ఉద్దీపన ఫౌండేషన్ కోఆర్డినేటర్ చెరుకు సతీష్ పాఠశాల కరస్పాండెంట్ గంగాధరి భద్రయ్య ప్రైమరీ హెడ్మాస్టర్ శేష గోని రామయ్య ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

# పేదల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత

◆ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

◆వేములవాడ మండల పరిషత్‌లో కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



వేములవాడ రూరల్ ప్రభాతవార్త:

పేద ప్రజల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం మొదటి ప్రాధాన్యతను ఇస్తుందని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు..సోమవారం వేములవాడ పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వేములవాడ రూరల్ మండలం పరిధిలోని 9 కల్యాణ లక్ష్మి ్మ షాదీ ముబారక్,అర్హులైన 44 మందికి 14 లక్షల 20 వేల విలువ గల, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అర్బన్, పట్టణ పరిధిలోని 10 లక్షల 72 వేల విలువ గల 32 ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను రాష్ట్ర ప్రభుత్వ విప్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు..వారు మాట్లాడుతూ రాష్ట్రాన్ని గత ప్రభుత్వం అప్పుల కుప్పగా మార్చిన కానీ ఇందిరమ్మ రాజ్యంలో గత ప్రభుత్వం అమలు చేస్తున్న ఒక్క పథకాన్ని కూడ రద్దు చేయకుండా నూతన పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు..గత పది సంవత్సరాల్లో పది రేషన్ కార్డులు కూడ ఇవ్వలేదన్నారు.. తెలంగాణా వ్యాప్తంగా రేషన్ కార్డులు లేని వారికి కార్డులు ఇస్తూ వెంటనే 6 కిలోల్లో సన్నం బియ్యం పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.. రాష్ట్ర వ్యాప్తంగా 5 లక్షల 61 వేల నూతన రేషన్ కార్డులు మంజూరు,27 లక్షల 83 వేల అదునపు ఇంటి సభ్యులను రేషన్ కార్డుల్లో నమోదు చేసినట్లు తెలిపారు..నిరుపేదలకు పక్క ఇంటి నిర్మాణం కోసం వారి స్వంత ఇంటి కలను సాకారం చేస్తూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు..పేద ప్రజలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందజేయడం జరుగుతుందన్నారు..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు కేబినెట్ సమావేశంలో చారిత్రాత్మక నిర్ణయం తీసుకొని అమలు చేసేందుకు పంచాయతీ రాజ్ చట్టం2018కి సవరణలు చేస్తూ ఆర్డినెన్స్ జారీ చేయాలని కేబినెట్ ఆమోదం తెలపడం పట్ల హర్షం వ్యక్తం చేశారు...

# తిప్పాపూర్ లో ఇండ్ల కూల్చివేత

## ఇండ్లు కూల్చడం పట్ల ఆవేదన వ్యక్తం చేస్తున్న నిర్వాసితులు

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:

వేములవాడ రెండో బ్రిడ్జి నిర్మాణంలో భాగంగా తిప్పాపూర్ బస్టాండ్ ఎదురుగా ఇండ్లు, దుకాణాల తొలగింపు తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. సోమవారం తెల్లవారుజామునే జెసిబి లు కూల్చివేతకు రావడంతో తమకు నష్టపరిహారం ఇవ్వకుండానే కూల్చివేయడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తూ జెసిబి లను నిర్వాసితులు అడ్డుకున్నారు ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దర్శనానికి ప్రతిరోజు వేలాదిమంది భక్తులు వస్తుండడంతో ట్రాఫిక్ నివారణకు 2 బిడ్జిలను నిర్మించేందుకు గత ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసి ఓ బ్రిడ్జిని నిర్మించి పూర్తి చేశారు అయితే మరో బ్రిడ్జి సగం వరకే పూర్తికాగా అంతలోనే ప్రభుత్వం మారింది. ప్రస్తుత ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చొరవ తీసుకొని రెండవ బ్రిడ్జి పనులను పూర్తి చేసేందుకు అధికారులతో పలుమార్లు సమావేశలు నిర్వహించి బ్రిడ్జి పనులు ప్రారంభించాలని కోరారు. ఇటీవల వేములవాడలో ప్రధాన రహదారి వెడల్పు పనుల్లో భాగంగా దుకాణాలను కూల్చివేసి రోడ్డు వెడల్పు చేసేందుకు పనులు ప్రారంభించారు. అలాగే రెండవ బ్రిడ్జి ను కూడా పూర్తి చేయాలని అధికారులు బ్రిడ్జి రోడ్డుకు అడ్డుగా ఉన్న నిర్మాణాలను తొలగించేందుకు గతంలోనే నోటీసులు జారీ చేశారు. సోమవారం ఉదయం జెసిబి లతో వచ్చిన అధికారులతో నిర్వాసితులు తీవ్ర వాగ్వివాదం చేశారు. తమకు దుకాణాలను ఖాళీ చేసేందుకు సమయం ఇవ్వాలని వేడుకున్నారు. అయితే అధికారులు మాత్రం కూల్చివేతాలను ప్రారంభించారు. దుకాణం కోల్పోతున్న ఓ నిర్వాసితుడు బస్టాండ్ వద్ద ఉన్న హోర్డింగ్ పైకి ఎక్కి ఆత్మహత్య



చేసుకునేందుకు ప్రయత్నించగా పోలీసులు నచ్చజెప్పి కిందికి తీసుకువచ్చారు. మరో నిర్వాసితురాలు కూడా జెసిబికి అడ్డుపడి తీవ్రంగా రోధించింది. పెద్ద ఎత్తున పోలీస్ బలగాలు అక్కడికి చేరుకొని నిర్వాసితులను పక్కకు తప్పించి కూల్చివేత పనులను ప్రారంభించారు. నిర్మాణాల తొలగింపు బస్టాండ్ ప్రాంతంలో తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. అయితే సర్వేనెంబర్ 10 సంబంధించిన భూయజమానులు కోర్టుకు వెళ్లారని, వారి నష్టపరిహారాన్ని కోర్టు లో డిపాజిట్ చేసి, కూల్చివేత పనులు చేపట్టినట్లు ఆర్డీవో రాధాబాయి వివరించారు. కాగా భవనల తొలగింపు పనులను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పరిశీలించారు. తమకు నష్టపరిహారం చెల్లించకుండాతమ నిర్మాణాలను కూల్చివేయడంపై నిర్వాసితులు కలెక్టర్ ముందు ఆవేదన వ్యక్తం చేశారు. చట్ట ప్రకారంగా అందరికీ న్యాయం జరుగుతుందని కలెక్టర్ హామీ ఇచ్చారు.

# అంగన్వాడి కేంద్రాల్లో హాజరు శాతం పెంచాలి

## ఐసిడిఎస్ సిడి పిఓ సౌందర్య

చందుర్తి జులై 14 ప్రభాతవార్త:



అంగన్వాడి కేంద్రాల్లో పిల్లల హాజరు శాతం పెంచాలని వేములవాడ ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిని సౌందర్య అన్నారు, చందుర్తి మండలంలో మర్రి గడ్డ, మల్యాల, చందుర్తి గ్రామాల్లో అంగన్వాడి కేంద్రాలను సోమవారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లోని అంగన్వాడి కేంద్రాల్లో పిల్లల సంఖ్యను పెంచాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారం, ఆరోగ్య లక్షి ్మ ఇతర సేవలను సద్వినియోగం చేసుకోవా లన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో విద్యార్థులు హాజరు రిజిస్టర్ లను, గర్భవతుల, బాలింతల ఫుడ్ రిజిస్టర్లను పరిశీలించారు. మూడు నుండి ఐదు సంవత్సరాల పిల్లలను తప్పకుండా అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించే బాధ్యత అంగన్వాడి ఉపాధ్యాయులదే అన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ శంకరమ్మ అంగన్వాడి ఉపాధ్యాయులు విజయ, రాజూరి భూ జ్యోతి, అనసూర్య, సంధ్య మంజుల, అనిత పాల్గొన్నారు.


వార్త కథనానికి స్పందన

# రక్షిత మంచినీటి బావి మోటార్‌కు మరమ్మత్తులు

చందుర్తి జులై 14 ప్రభాతవార్త:

చందుర్తి మండలం ఎన్గల్ గ్రామంలో తాగునీటి ఎద్దడి తీవ్రంగా నెలకొనగా ఈనెల 13వ తేదీన వార్త దినపత్రిక కరీంనగర్ ఎడిషన్ లో ఖి ఎన్గల్ లో తాగునీటి కష్టాలు.... పట్టించుకోని గ్రామపంచాయతీ ఖి అనే వార్త కథనం ప్రచురణ కాగా స్పందించిన మండల పరిషత్ అధికారులు, గ్రామపంచాయతీ సిబ్బంది సోమవారం రక్షిత మంచినీటి బావి మోటారుకు మరమ్మత్తులు చేపట్టి కాలనీవాసులకు తాగునీటి ఇబ్బందులను తొలగించారు. గ్రామంలో పూసర్ల గడ్డ కాలనీలో రక్షిత మంచినీటి బావి మోటార్ పది రోజుల క్రితం చెడిపోవడంతో తాగు నీటి ఎద్దడి తీవ్రంగా నెలకొనగా వార్త ప్రచురణ అయింది, వార్త కథనంతో మంచినీటి సమస్య పరిష్కారమైందని గ్రామస్తులు తెలిపారు.





# వేములవాడ వార్త



# విలక్షణ నటుడు కోట శ్రీనివాసరావు మృతి పట్ల కళాకారుల సంతాపం

వేములవాడ టౌన్ ప్రభాతవార్త:



ప్రముఖ సినీ నటుడు, పద్మశ్రీ అవార్డు గ్రహీత కోట శ్రీనివాసరావు మృతి పట్ల వేములవాడలో తెలంగాణ ఉద్యమ కళాకారుల విభాగం ప్రధాన కార్యాలయంలో సోమవారం మధ్యాహ్నం రెండు గంటలకు సంతాప కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా రెండు నిమిషాల మౌనం పాటించి నివాళులు అర్పించారు. అనంతరం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి మాట్లాడుతూ, "కోట శ్రీనివాసరావు మరణం చిత్ర పరిశ్రమకు, కళాకారులకు తీరనిలోటు. ఆయన విలక్షణమైన పాత్రలతో నాలుగు దశాబ్దాలుగా ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నారు. నాటక రంగంలో ఆయన చేసిన సేవలు మరపురాని వి" అని అన్నారు. ఈ సంతాప కార్యక్రమంలో ఉత్తర తెలంగాణ కళాకారుల విభాగం కోఆర్డినేటర్ బొడ్డు రాములు, జిల్లా కళాకారుల అధ్యక్షులు బొజ్జ కనకయ్య, వారాల దేవయ్య, న్యాయ సలహాదారు నేరెళ్ల తిరుమల గౌడ్, ఉపాధ్యక్షులు బుర్రి శంకరయ్య, కనపర్తి హనుమాన్, ఆడెపు చందు, గుమ్మడి రాజేశం, జిల్లా ప్రధాన కార్యదర్శి మానువాడ లక్షీ ్మనారాయణ, ప్రెస్ మీడియా కార్యదర్శి చిలుముల రమేష్, మామిండ్ల సత్తయ్య, అన్నారపు హరీష్, బోయినపల్లి మండల కళాకారుల అధ్యక్షులు మొగిలోజి లక్షి ్మరాజం, సావనపల్లి లక్ష్మీరాజం తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో సామాన్యుల మనుగడ కష్టసాధ్యమైంది

## -బిజెపి నాయకులు ప్రతాప రామకృష్ణ

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక సామాన్యుల మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని జిల్లా బిజెపి మాజీ అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ అన్నారు.వేములవాడ తిప్పాపురంలో రెండవ బ్రిడ్జి నిర్మాణంలో అడ్డుగా ఉన్న నిర్మాణాల కూల్చివేత పనులను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ, బ్రిడ్జి నిర్మాణం కాకుండానే ఇళ్లను కూల్చివేయడంలో అర్థం లేదని, ఇళ్లను కూల్చి వేసి ఏం సాధించారో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. వారం రోజుల కింద నోటీసులు ఇచ్చి రాత్రికి రాత్రి కూల్చి వేయడం అన్యాయమని, బ్రిడ్జి నుండి దేవాలయం వరకు కూల్చివేత పనులకు పూర్తి అయిన పనులు ప్రారంభించలేదని, రోడ్డు నిర్మాణం ఎన్ని రోజుల్లో పూర్తి చేస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు.

# పోగొట్టుకున్న సెల్ ఫోన్ ను అప్పగించిన ఎస్సై

చందుర్తి జులై 14 ప్రభాతవార్త:



చందుర్తి మండల కేంద్రానికి చెందిన లింగంపల్లి హరీష్ సెల్ ఫోన్ మూడు సంవత్సరాల క్రితం పోగొట్టుకోగా సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్(సీ ఈ ఐ ఆర్) ఆధా రంగా చందుర్తి ఎస్సై జిల్లెల రమేష్ పట్టుకొని సోమవారం బాధితునికి అందజేశారు. ఈ కార్యక్రమంలో రైటర్ కరుణాకర్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

మంథని వార్త

# అక్రమాలకు పాల్పడుతున్న మాజీ మున్సిపల్ వైస్ చైర్మెన్ పై చర్య తీసుకోవాలి

## వార్డు పెద్దలు గంగాధర సమ్మయ్య

మంథని ప్రభాతవార్త

అధికార పార్టీ బలంతో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ శ్రీపతి బానయ్య డ్రైనేజీని మూసేసి ఆ స్థలాన్ని కబ్జా చేసిన అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదంటూ మంథని మున్సిపల్ 2వ వార్డు పెద్దలు గంగాధర సమ్మయ్య ఆరోపించారు. సోమవారం మంథని ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంథని మున్సిపల్ మాజీ చైర్మన్ శ్రీపతి బానయ్య 2 వార్డ్ పరిధిలోని ఎరుకల గూడెంలో తన ఇంటి ముందు ఉన్న విలువైన డ్రైనేజీ స్థలాన్ని అక్రమంగా ఆక్రమించు కొని డ్రైనేజీని మట్టితో పూడ్చి వేయడంతో పాటు పైపు లైన్ ద్వారా ఏకంగా డ్రైనేజీకి డైవర్షన్ ఇచ్చారన్నారు. డ్రైనేజీ స్థలాన్ని కబ్జా చేసి కాంపౌండ్ వాల్‌ను నిర్మించుకుంటున్నాడని ఆయన పేర్కొన్నారు. డ్రైనేజీ స్థలాన్ని కబ్జా



చేయడం వల్ల పై నుంచి వచ్చే డ్రైనేజీ నీరు సక్రమంగా వెళ్లకుండా ఉంటుందన్నారు. అంతేకాకుండా డ్రైనేజీ స్థలాన్ని కబ్జా చేయడం వల్ల భవిష్యత్తులో వర్షాలు ఎక్కువగా కురిస్తే వరద నీరంతా రోడ్ల మీద నుంచే వెళ్లే ప్రమాదం ఉ న్నదన్నారు. ప్రధాన రహదారిగా ఉన్న ఈ రహదారిపై వరద నీరు వెళ్తే వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉంది. ఇంత జరుగుతున్నా మంథని మున్సిపల్ అధికారులు పట్టించుకోక పోవడం శోచనీయమన్నారు. డ్రైనేజీ స్థలాన్ని కబ్జాకు గురి చేస్తున్నారని ఎన్ని సార్లు మున్సిపల్ అధికారులకు విన్నవించుకున్నప్పటికీ ఎవరు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. శ్రీపతి బానయ్య అధికారంలో ఏ పార్టీ ఉంటే ఆ పార్టీలోకి వెళ్లి ఇలాంటి అక్రమాలకు పాల్పడటం షర మాములుగా మారిందన్నారు. ఎదురు మాట్లాడే వారిని భయభ్రాంతులకు గురి చేస్తూ ఇబ్బందుల పాలు చేస్తున్నారన్నారు. అధికార పార్టీ అండదండలతో తనను ఎవరు ఏం చేయలేరని ఆయన ఇష్టం వచ్చినట్లుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఈ డ్రైనేజీ స్థలం కబ్జా విషయంపై జిల్లా కలెక్టర్‌కు సైతం నాలుగుసార్లు ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి డ్రైనేజీ కబ్జా పై చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ సమావేశంలో స్థానికులు దండె మధూకర్, శంకర్‌లు పాల్గొన్నారు.

# భూభారతిలో ప్రభుత్వ భూములను రక్షించాలి

## రెవెన్యూ డివిజనల్ అధికారికి వినతి పత్రం అందజేత

మంథని రూరల్ ప్రభాతవార్త

భూభారతిలో ప్రభుత్వ భూములను రక్షి ంచాలని అక్రమార్కులకు పట్టాలు చేయకుండా అడ్డు కట్ట వేయాలని సోమవారం మంథని రెవెన్యూ డివిజనల్ అధికారికి వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న భూభారతిలో భూ కబ్జాదారులు అక్రమార్కులు ప్రభుత్వ భూములకు పట్టాల



కొరకు దరఖాస్తులు పెట్టుకున్నట్లు మాదృష్టికి వచ్చిందని మంథని మున్సిపల్ పరిధిలోని రెవెన్యూ ఆబాది మున్సిపాలిటీ కి సంబంధించిన భూములు ఆక్రమణకు గురయ్యాయి అని మంథని నియోజకవర్గంలోని ఇతర మండలాలు గ్రామాలలో ప్రభుత్వ భూములు సీలింగ్ భూములు బంజరు భూములు దేవాదాయ భూములు గైరాన్ భూములు అసైన్డ్ భూములు ఇనాం భూములు చెరువు ఎస్సీ కార్పొరేషన్ భూములు చెరువు శిఖం భూములను కొంతమంది కబ్జాదారులు ఆక్రమించుకొని సాగు చేసుకుంటున్నారని అన్నారు అక్రమార్కులు తప్పుడు డాక్యుమెంట్లను సృష్టించి పట్టాల కోసం భూభారతిలో దరఖాస్తులు పెట్టుకున్నారని అన్నారు అట్టి దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలన చేసి ప్రత్యేక దృష్టి సారించి పట్టాలు చేయకుండా అడ్డుకట్ట వేసి భావితరాల కోసం ప్రభుత్వ భూములను రక్షి ంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బాబు రవి పాల్గొన్నారు.

# బీసీలను చైతన్య పరిచేల బహుజనగణం

## మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

మంథని రూరల్ ప్రభాతవార్త

జూలూరు గౌరీ శంకర్ రచించిన బహుజనగణమన పుస్తకం బీసీలను చైతన్య పరిచేల ఉందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. జూలూరు గౌరీ శంకర్ రచించిన బహుజనగణమన అనే పుస్తకాన్ని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ మంథని పట్టణంలోని మహాత్మా జ్యోతిరావు ఫూలే విగ్రహం వద్ద బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పుట్ట మధూకర్ మాట్లాడుతూ.ప్రస్తుతం యువకులు కంప్యూటర్ యుగంలో జీవిస్తున్నారని భారత దేశం మౌళిక సిద్ధాంతాలు కూడ తెలియకుండా కేవలం చదువు, ఉద్యోగం కోసం మాత్రమే తాపత్రేయ పడుతున్నారన్నారు. దీన్ని వల్ల దేశంలో కులాలు, మతాలు ఏ విధంగా నడుస్తున్నాయో తెలియకుండా పోతున్నదని దీనిని అసరా చేసుకునే కొంత మంది మోసం చేసిన వాళ్లే మోసం చేయడడానికి సిద్ధంగా ఉంటున్నారన్నారు. దీనికి నిలువెత్తు నిదర్శనమే



మంథని నియోజకవర్గమేనన్నారు. నేటి సమాజంలో బీసీ పరిస్థితులు, దక్కాల్సి న గౌరవం, చట్ట సభలో వారి వాటా వంటి వాటిపై బీసీలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించే విధంగా గౌరీ శంకర్ బహుజనగణమన అనే అద్భుతమైన పుస్తకాన్ని రచించారన్నారు. ఈ పుస్తకంలో చట్ట సభలకు పెద్ద కులాలు బహిరంగ సభలకు బీసీ కులాలు ఇంకా ఇది చెల్లదు గాక చెల్లదు.. అనే గొప్ప విషయాలను పొందుపర్చారన్నారు. బీసీ కమీషన్ మెంబర్‌గా, కవిగా, రచయితగా బహుజనుల కోసం అనేక విధాలుగా కృషి చేస్తున్నటువంటి గొప్ప వ్యక్తి జూలురు గౌరీ శంకర్ అని పుట్ట మధూకర్ కొనియాడారు. లక్షల రూపాయలు ఖర్చు పెట్టి బీసీలను చైతన్య వంతులను చేసేందుకు పుస్తకాన్ని రచించిన గౌరీ శంకర్ బహుజనగణమన పుస్తకాన్ని ప్రతీ ఒక్కరు చదవాలని ఆయన కోరారు. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించక పోవడంపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హైకోర్టు చివాట్లు పెట్టడం వల్లనే హడావుడిగా ఎన్నికలను నిర్వహించేందుకు సిద్ధమవుతుందన్నారు. మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం జీవోలు, ఆర్డినేన్స్!!ల పేరుతో మోసం చేసేందుకు సిద్ధంగా ఉందన్నారు. రాహుల్ గాంధీ నేతృత్వంలో నడుస్తున్న తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పేరుతో మళ్లీ అవలీలగా మోసం చేసేందుకు సిద్ధమవుతున్నదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఎంబీసీ, మున్నూరు కాపు కార్పొరేషన్లు ఏర్పాటు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి ఇన్ని నెలలవుతున్నా వాటి గురించే పట్టించుకోవడం లేదని విమర్శించారు

# ఘనంగా మాజీ ఉపసర్పంచ్ జన్మదిన వేడుకలు

మంథని రూరల్ ప్రభాతవార్త

మంథని మండలం బిట్టుపల్లి తాజా మాజీ ఉప సర్పంచ్ తెలుసూరి కుమార్ జన్మదిన వేడుకలను బిట్టుపల్లి కాంగ్రెస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిట్టుపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు పోగుల మహేందర్, ఉప అధ్యక్షుడు



గువ్వల రాజమల్లు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పోగుల సాగర్ యూత్ ఉప అధ్యక్షుడు చేరుకుతోట భగత్,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ డ్రైవర్లను సన్మానించిన డి ఎం

మంథని ప్రభాతవార్త

టి.జి.ఎస్.ఆర్.టి.సి మంథని డిపోలో డీజిల్ ఆదా చేసి నా ఉత్తమ డ్రైవర్లను డిఎం శ్రావణ్ కుమార్ సోమవారం సన్మానించారు. గత నెల జూన్ మాసంలో అత్యధిక ఇంధన పొదుపులో ఉత్తమ ప్రతిభ కనబర్చిన జి. లక్ష్మణ్ , ఎం. సత్తయ్య డి ఎం సన్మానించారు.ఈ సందర్భంగా, డిపో మేనేజర్ మాట్లాడుతూ, మిగతా ఉద్యోగులు వీరిని ఆదర్శంగా తీసుకొని డీజిల్ ఆదా చేసి సంస్థ అభివృద్ధికి పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఆన్లైన్ సేవలు నిలిచిపోవడంతో ఆగిపోయిన రిజిస్ట్రేషన్లు

మంథని రూరల్ ప్రభాతవార్త

మంథని సబ్ రిజిస్టర్ కార్యాలయంలో సోమవారం ఆన్లైన్ సేవలు పనిచేయక పోవడంతో రిజిస్ట్రేషన్లు పూర్తిగా నిలిచిపోయాయి. రైతులతో పాటు వివిధ రకాల భూములను రిజిస్ట్రేషన్ చేయించుకునేవారు. ఉదయం నుండి సాయంత్రం వరకు కార్యాలయం వద్ద పడి కాపులు కాచారు. ఐదు గంటల వరకు కూడా ఆన్లైన్ సేవలు పనిచేయకపోవడంతో రిజిస్ట్రేషన్ చేయించుకునే వారు వెనుదిరిగి పోయారు. కొత్తగా సాఫ్ట్వేర్ ఇన్స్టాల్ చేయటంతో రాష్ట్ర వ్యాప్తంగా రిజిస్ట్రేషన్ కార్యాలయంలో ఆన్లైన్ సేవలు అంతరాయం కలిగాయని మంథని సబ్ రిజిస్టర్ తెలిపారు.

# సమాచార హక్కు చట్టం ద్వారా సమాచారం ఇవ్వండి

మంథని రూరల్ ప్రభాతవార్త



మ్తంథని మండలం పోతారం గ్రామపంచాయతీ కి సంబంధించిన 2013 జనవరి నుంచి 2025 జూన్ వరకు ఖర్చు చేసిన నిధులపై పూర్తి సమాచారం ఇవ్వాలని గ్రామానికి చెందిన కారంగా లావణ్య సోమవారం పంచాయతీ కార్యదర్శి దరఖాస్తు చేసుకున్నారు. తాను కోరిన విధంగా ఎలాంటి మినహాయింపులు లేకుండా పూర్తి సమాచారం ఇవ్వాలని కార్యదర్శికి దరఖాస్తు చేసుకున్నారు.

# మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



ఓదెల ప్రభాతవార్త.

చిన్ననాటి కాలంలో వారితో పాటు చదువుకున్న మిత్రుడు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో ఆ కుటుంబానికి తోటి విద్యార్థులు సోమవారం ఆర్థిక సహాయం అందజేశారు. పొత్కపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 20022003 సంవత్సరంలో వారితోపాటు విద్యను అభ్యసించిన రాపర్తి రాజు ఇటీవల ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి సమీపంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. దీంతో అప్పట్లో రాజు తో చదువుకున్న మిత్రులందరూ కలిసి ఆర్థిక సహాయంగా రాజు కుమారులు కి పేరు మీద ఉన్నత చదువులు కొరకు రూ. 64308 వేల రూపాయలను అందజేశారు ఈ కార్యక్రమంలో ఆరెల్లి శ్రీనివాస్, జక్కు సురేష్,ఆరెల్లి మహేందర్, అరెల్లి సంతోష్, గుండ్లపల్లి శ్రీనివాస్ మేడుదుల రవీందర్,మధుకర్,ఎర్ర రాజు, మారం సుధాకర్, కె రమేష్ ఐలయ్య పాల్గొన్నారు

# గాయత్రిలో గ్రీన్ డే వేడుకలు

పెద్దపల్లి, ప్రభాతవార్త:




పెద్దపల్లిలోని గాయత్రి విద్యానికేతన్‌లో గ్రీన్‌డే వేడుకలను సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆకుపచ్చ వస్త్రధారణలో పాల్గొని పర్యావరణ ప్రాధాన్యాన్ని ప్రతిబింబించారు. అనంతరం గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ మన భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలంటే ప్రతి ఒక్కరికి పచ్చదనాన్ని పెంపొందించే బాధ్యత ఉందని తెలిపారు. ప్రతి కుటుంబం కనీసం ఒక మొక్క నాటి సంరక్షి ంచాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థులు గ్రీన్ డేపై పాటలు, నాటికలు, డ్రాయింగ్ ప్రదర్శనలు చేస్తూ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులకు ఉసిరి, దానిమ్మ, మునగ, బొప్పాయి, సీతాఫలం, మందార, గులాబీ, అలోవెరా, పచ్చ గన్నేరు తదితర పూల, పండ్ల మొక్కలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కరెస్పాండెంట్ రజనీ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ విజయ్, వైస్ ప్రిన్సిపాల్ ప్రియాంక, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎరువులు సజావుగా సరఫరా చేయాలి

ఓదెల ప్రభాతవార్త:



ఓదెల మండలం కేంద్రం లో నీ రైతు వేదిక లో మండల ఎరువుల డీలర్స్ కి జిల్లా వ్యవసాయ అధికారి దోమ ఆదిరెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎరువుల సరఫరా పై రివ్యూ సమావేశం నిర్వహించినారు ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రైతులకు ఎరువుల సరఫరా లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎరువులు రైతుల కి సరఫరా చేయాలి అని అన్నారు డీలర్స్ రికార్డ్స్ ప్రతిరోజు అప్డేట్ చేసుకోవాలి అని అన్నారు రైతులకు సరిపడ ఎరువుల నిల్వలు జిల్లా లో ఉన్నాయి అని తెలిపారు ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయాధికారి బి భాస్కర్, వ్యవసాయ విస్తీర్ణ అధికారి సంధ్య, మండల ఎరువుల డీలర్స్ పాల్గొన్నారు.

## ఆగస్టు నెల వరకు సరిపడ్డా ఎరువుల నిల్వలు సిద్ధం

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



పెద్దపల్లి జిల్లాలో ఆగస్టు నెలకు సరిపడా ఎరువులు ప్రస్తుతం అందుబాటులో ఉన్నాయని, ఎటువంటి కొరత లేదని, రైతులు అనవసర ఆందోళన చెందవద్దని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ప్రస్తుతం 9400 టన్నుల యూరియా అందుబాటులో ఉందని, మనకు ఆగస్టు నెలలో 10 వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం అవుతుందని, ప్రస్తుతం మన దగ్గర ఉన్న యూరియా నిల్వలు ఆగస్టు మాసం వరకు సరిపోతాయని అన్నారు. ఆగస్టులో కూడా మనకి యూరియా సరఫరా ఉంటుందని, కాబట్టి రైతులు ఆందోళన చెంది యూరియాని ప్రస్తుతం కొనుగోలు చేయాల్సిన అవసరం లేదని, జిల్లాకి కావల్సిన యూరియాను జిల్లా యంత్రాంగం ఎప్పటికప్పుడు రాష్ట్రస్థాయి అధికారులతో మాట్లాడి జిల్లాకు తెప్పించడం జరుగుతుందని అన్నారు. రైతులు ఆందోళన చెందకుండా ఉండాలని , ప్రస్తుతం యూరియా కొనుగోలు చేసి నిల్వ ఉంచడం వలన దానిలో ఉన్న నత్రజని ఆవిరి చెందుతుందని, ప్రస్తుత డోస్ కి అవసరం మేరకు మాత్రమే యూరియాను కొనుగోలు చేయాల్సిందిగా రైతులకు జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## ఎస్.ఐ ని సన్మానించిన బుగ్గారం బిజెపి నేతలు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త, జులై 14:



బుగ్గారం మండల ఎస్. ఐ గా బాధ్యత లు చేపట్టిన సతీష్ ను మండల బీజేపీ నేతలు మంచే రాజేష్, మేడవేణి శ్రీధర్ ఆధ్వర్యంలో బిజెపి శ్రేణులు ఘనంగా సన్మానించారు. సోమవారం బుగ్గారం పోలీస్ స్టేషన్ కు వెళ్లిన బిజెపి నేతలు ఎస్.ఐ సతీష్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం మండల బిజెపి అధ్యక్షులు మేడవేణి శ్రీధర్ మాట్లాడుతూ నూతన మండలం నేపథ్యంలో బుగ్గారం మండల పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం మీ వంతుగా కృషి చేయాలని బిజెపి పార్టీ పక్షాన సంపూర్తి సహకారం అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమం లో మండల కమిటీ సభ్యులు, ప్రధాన కార్యదర్శి పల్లికొండ అనీల్, దొనకంటి అనీల్, ఉపాధ్యక్షులు మందపల్లి శ్రీనివాస్, బండారి సత్తయ్య, కప్పల నరేష్, పెరిక తిరుపతి, మామిడాల సతీష్, వడకాపురం సతీష్, చిట్ల సునీల్, గోలి లింగారెడ్డి తోపాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆరెల్లి శంకరయ్యకు నివాళులు అర్పించిన ఎమ్మెల్యే

ఓదెల ప్రభాతవార్త:



ఓదెల మండలంలోని శానగొండ గ్రామంలో తన డ్రైవర్ శివాజీ తండ్రి అరెల్లి శంకరయ్య పెద్దకర్మ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ సాయిరి మహేందర్ మాజీ ఎంపిటిసిలు బోడకుంట చిన్నస్వామి నిర్ల శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలకు పూర్వ విద్యార్థుల సాయం

ధర్మపురి, ప్రభాతవార్త:



తాము చదువుకున్న పాఠశాలకు తిరిగి ఏమైనా సహకరించాలని భావించిన పూర్వ విద్యార్థులు రూ.25 వేల విలువ గల కుర్చీలు, బెంచీలను బహూకరించారు. ధర్మపురి మండలం తుమ్మెనాల గ్రామానికి చెందిన ప్రాథమిక పాఠశాలకు 2012 2013 ఎస్ఎస్సి మిత్ర బృందం సభ్యులు పాఠశాల విద్యార్థులకు ఉపయోగపడేలా ఏదైనా సేవా కార్యక్రమం చేయాలని భావించి కుర్చీలు, బెంచీలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాశెట్టి శ్రీనివాస్, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణుమాధవ్, ఉపాధ్యాయులు కాసర్ల వెంకటరమణ, పెండ్యాల రాజేష్ ,శిరీష, లక్ష్మి ్మ తదితరులు ఉన్నారు

# ధర్మపురి వార్త



## పిఆర్‌టియు టిఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం

ఎండపల్లి , ప్రభాతవార్త:



పిఆర్‌టియు టిఎస్ ఎండపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో మండలంలోని పలు పాఠశాలల్లో పి ఆర్ టి యు టి ఎస్ 2025 సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా మండల అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు నిమ్మ రవి జోగం శ్రీనివాస్ మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో మన పిఆర్టియు టీఎస్ సంఘం ఎప్పుడు ముందుంటుందని సంఘ సభ్యత్వాలను స్వీకరించి సంఘ అభివృద్ధిలో ఉపాధ్యాయులందరూ సహకరించాలని వారిని కోరడం జరిగింది. అలాగే పిఆర్టియుటిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు మామిడి సంతోష్ మాట్లాడుతూ ప్రమోషన్లతో కూడిన బదిలీలను నిర్వహించాలని, పెండింగ్ బిల్లులు సత్వరమే చెల్లించాలని, పి ఆర్ సి ని వెంటనే ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది, ఈ నమోదు కార్యక్రమంలోవివిధ పాఠశాలల ఉపాధ్యాయులు స్వచ్ఛందంగా సంఘ సభ్యత్వాన్ని స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిఆర్టియుటిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు మామిడి సంతోష్, జిల్లా కార్యదర్శి ధర్మేందర్, జిల్లా నాయకులు శ్రీనివాసరెడ్డి, వెల్గటూర్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సిహెచ్ నర్సింగం ,శ్రీధర్ రెడ్డి ఉద్యోగ సంఘాల నాయకులు వి ప్రశాంత్, ఆంజనేయులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం

ధర్మపురి ప్రభాతవార్త:



స్థానిక లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ధర్మపురి పట్టణంలో సోమవారం ఉచిత నేత్ర మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు.కరీంనగర్ లోని రేకుర్తి ఆస్పత్రి సహకారంతో మెడికేర్ కి చెందిన వైద్యులు భాస్కర్ ఆధ్వర్యంలో సుమారు 200 మందికి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారు. వీరిలో 90 మందికి కంటి సమస్యలు ఉన్నాయని గుర్తించి వారికి శత్ర చికిత్సలు నిర్వహించాల్సి ఉంటుందని గుర్తించారు. వీరిలో 50 మందిని ఆస్పత్రికి చెందిన వాహనంలో తీసుకువెళ్లగా మంగళవారం ఉచితంగా శస్త్ర చికిత్సలు నిర్వహించి తిరిగి తీసుకురావడం జరుగుతుందని లయన్స్ క్లబ్ నిర్వాహకులు తెలిపారు. మిగిలిన 40 మందికి రెండవ విడతగా శస్త్ర చికిత్సలు నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ నిర్వాహకులు మామిడాల రవీందర్, సర్జారావ్, పప్పుల శ్రీనివాస్,పిన్న శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బహుజనగణమన పుస్తక ఆవిష్కరణ

ముత్తారం, ప్రభాతవార్త.

గౌరీ శంకర్ రచించి బహుజగణమన పుస్తకాన్ని ముత్తారం మండలం మచ్చుపేట గ్రామంలోని బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద బిఆర్ఎస్ ముత్తారం మండల నాయకులు ఆవిష్కరించారు. ముందుగా బిఆర్.అంబేద్కర్ విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా బిసి నినాదంతో మోసం చేస్తుందని ఆరోపిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలపై గౌరీ శంకర్ ఈ పుస్తకాన్ని రచించారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి, మాజీ ఎంపిపి అత్తె చంద్రమౌళి, మాజీ పిఏసిఎస్ చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, మాజీ సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు నూనె కుమార్ తదితరులున్నారు.



# 42 శాతం బీసీ రిజర్వేషన్ క్యాబినెట్ ఆమోదం తెలపడం చారిత్రాత్మక నిర్ణయం

**▪ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:




రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ క్యాబినెట్ ఆమోదం తెలపడం చారిత్రాత్మక నిర్ణయం అని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడం పట్ల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కృతజ్ఞత ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో ముఖ్యఅతిథిగా ఆది శ్రీనివాస్ హాజరయ్యారు ఈ సందర్భంగా మాట్లాడుతూ వెనుకబడిన వర్గాలకు అండగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంఎల్లవేళలా ఉంటుందన్నారు .బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ల కల్పనకు ఆమోదం తెలిపినందుకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రివర్గానికి కృతజ్ఞతలు తెలిపారు. కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు పాదయాత్ర భారత్ జోడో యాత్ర చేసి దేశ ప్రజల ఆకాంక్షలను రాహుల్ గాంధీ తెలుసుకున్నారు.తాము అధికారంలోకి వస్తే కుల గణన చేపడతామని రాహుల్ గాంధీ ప్రకటించారు. రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షునిగా ఉన్నప్పుడు కామారెడ్డి డిక్లరేషన్ చేయడం జరిగిందన్నారు .బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని నాడు రేవంత్ రెడ్డి హామీ ఇచ్చి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత కామారెడ్డి డిక్లరేషన్‌కు అనుగుణంగా సామాజిక, ఆర్థిక, విద్యా, ఆర్థిక, ఉద్యోగ రాజకీయ, కుల సర్వే ప్రక్రియ చేపట్టడం జరిగిందన్నారు .మాది మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం దానికి నిదర్శనమే నేడు బీసీలకు రాజకీయ, విద్య ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించామన్నారు .అసెంబ్లీ లో బీసీ మంత్రి పొన్నం ప్రభాకర్ బీసీ బిల్లు ప్రవేశ పెడితే దాన్ని నేను బలపరిచే అవకాశం రావడం పూర్వ జన్మ సుకృతం అన్నారు .రానున్న ఎన్నికల్లో 42 శాతం బీసీ బిడ్డలు గెలవాలని ఆకాంక్షి ంచారు .ఎన్ని అడ్డంకులు సృష్టించిన బీసీ కుల గణన చేసి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించామన్నారు .బీసీ కుల గణన చెసి రాష్టలో బీసీలు 56 శాతం ఉన్నట్లు లెక్కలు తీయడం జరిగిందన్నారు .ఢిల్లీలో లోని జంతర్ మంతర్ వద్ద కేంద్రప్రభుత్వం బీసీ కుల గణన ను 9 షెడ్యూల్లో చేర్చాలని ధర్నా నిర్వహించడం జరిగిందన్నారు. పదేళ్ల పాటు బీసీలను బీఆర్ఎస్ బిజెపి అన్ని విధాలా విస్మరించడం జరిగిందన్నారు .బీసీలపై బీజేపీ బీఆర్ఎస్ కు ఏ మాత్రం చిత్తశుద్ధి లేదన్నారు .కుల గణన సర్వేను ఫెయిల్ చేయాలనే ఉద్దేశంతో కేసీఆర్, హరీశ్‌రావు, కేటీఆర్ ఈ సర్వేలో పాల్గొనలేదన్నారు. రాజ్ నాథ్ సింగ్ కుల గణన చేయం అని కోర్టు లో కేస్ వేశారన్నారు.బీజేపీ ఇప్పటికైనా బీసీ రిజర్వేషన్ బిల్లు రాజ్యాంగ సవరణ చెసి 9 షెడ్యూలు చేర్చాలన్నారు.బీసీలందరూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంనికి అండగా ఉండాలన్నారు .వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలి. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్, గ్రంథాలయ చైర్మన్ సత్యనారాయణ, చంద్రకళ, చందన, సూర దేవరాజ్, గడ్డం నరసయ్య, జలగం ప్రవీణ్ నాయకులు పాల్గొన్నారు

# రైతులకు ఎరువుల కొరత రాకుండా చూస్తాం

**▪ పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ**

**▪ఆర్ఎఫ్‌సిఎల్‌ను సందర్శించిన పెద్దపల్లి ఎంపీ**

**▪ఉత్పత్తి, ఎరువుల లభ్యతపై సమీక్ష**

గోదావరిఖని, ప్రభాతవార్త:



రైతులకు ఎరువుల కొరత రాకుండా ఉండేందుకు అన్ని స్థాయిల్లో సమన్వయం చేస్తామని, అవసరమైతే కేంద్ర ప్రభుత్వంతో చర్చిస్తానని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ అన్నారు. రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్ఎఫ్‌సిఎల్)ను పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ సోమవారం సందర్శించారు. రాష్ట్ర వ్యాప్తంగా యూరియా కొరతపై ఆందోళన నెలకొన్న నేపథ్యంలో సంస్థలో ఉత్పత్తి స్థాయిలు, లింకేజ్, డిస్ట్రిబ్యూషన్ వంటి అంశాలపై సమీక్ష నిర్వహించారు. ప్లాంట్ ఉత్పత్తి సామర్థం, ప్రస్తుత రోజువారీ ఉత్పత్తి స్థాయి, యూరియా సరఫరా లింకేజ్ విధానం, రాష్ట్రానికి పంపిణీ అవుతున్న మెట్రిక్ టన్నుల పరిమాణం, నిల్వలు, రవాణా, రైతులకు డైరెక్ట్ డెలివరీ వంటి అంశాలపై సమీక్షించారు.



యూరియా తోపాటు ఇతర ఎరువుల ఉత్ప త్తిపై కూడా వివరాలు అడిగి తెలుసుకున్నారు. అవసరమైతే ఫాస్ఫేటిక్, మిక్స్‌డ్ ఫర్టిలైజర్స్ వంటి ఎరువుల ఉత్పత్తిపై దృష్టి పెట్టాలని సూచించారు. ఆర్ఎఫ్‌సిఎల్ ప్లాంట్‌ను పూర్తి సామర్థంతో నడిపేలా చూస్తామని హామీ ఇచ్చారు. అలాగే కార్మికుల సమస్యలు, వేతనాలు, భద్రత అంశాలపై కూడా అధికారులతో చర్చించి, అవసరమైన మద్దతు అందిస్తానని తెలిపారు. అప్పటి పెద్దపల్లి ఎంపీగా ఉన్న ప్రస్తుత మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామి ఆర్ఎఫ్‌సిఎల్‌ను తిరిగి తెరిపించడంలో కీలక భూమికి పోషించారని అన్నారు. ఆర్ఎఫ్‌సిఎల్ ఏర్పాటుకు కావాల్సి న రూ.10వేల కోట్ల రుణ మాఫీ జరిగేలా కేంద్రాన్ని ఒప్పించారని, ఈ ప్రాంత యువతకి వేలాది ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశగా ఆర్ఎఫ్‌సిఎల్‌ను పునరుద్ధరించడంలో ప్రధాన పాత్ర వహించారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎఫ్‌సిఎల్ అధికారులు, ప్రజాప్రతినిధులు, ఇతర నాయకులు ఉన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి క్షేత్ర స్థాయిలో పరిశీలించి వెంటవెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో సోమవారం ప్రజల నుండి పిర్యాదులు, వినతులను జిల్లా అడిషనల్ కలెక్టర్ బి ఎస్ లతతో కలిసి కలెక్టర్ స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 41 పిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల రెవెన్యూ డివిషనల్ అధికారి మధుసూదన్, కోరుట్ల, మెట్పల్లి, రెవెన్యూ డివిజనల్ అధికారి జి వాకర్ రెడ్డి శ్రీనివాస్,వివిధ జిల్లా అధికారులు, తహసీల్దర్లు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.



# మా నాన్నను బతికించండి...

**- తండ్రి కోసం పిల్లల ఆరాటం...**

**-ఆపన్న హస్తం కోసం ఎదురుచూపులు**

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:





జన్మనిచ్చిన తండ్రి ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతూ నరక యాతన అనుభవిస్తున్న తన తండ్రి బాధ చూడలేక ఆ చిన్నారులు మా నాన్నను బతికించండి అంటూ ఆపన్న హస్తం కోసం ఎదురు చూస్తున్నారు. జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో నారగోని శ్రీనివాస్ మౌనిక దంపతులు ఇద్దరు పిల్లలు ప్రనిక్ సహస్ర కుటుంబ సభ్యులు కలిసి కాయ కష్టం చేసుకుంటూ పిల్లలతో సంతోషంగా జీవిస్తున్నాడు. శ్రీనివాస్ తల్లిదండ్రులకు కూడా ఆయనే పెద్ద దిక్కు. విధి ఆడిన వింత నాటకంలో 2021 వ సంవత్సరంలో శ్రీనివాస్‌కు మెదడుకు సంబంధించిన తీవ్రమైన వ్యాధి సోకగానే ఇక్కడితే కానీ దొక్కాడని ఆ కుటుంబం తల్లడిల్లిపోయింది. ఆసుపత్రిలో చూపిస్తే ఆపరేషన్ చేయాలని వైద్యులు తెలుపగా కుటుంబ సభ్యుల సహకారంతో 15 లక్షల వరకు అప్పులు చేసి ఆపరేషన్ చేయించిన తర్వాత శ్రీనివాస్ కోలుకుంటాడని ఆశపడ్డారు. మనం ఒకటి తెలిస్తే వీధి మరొక రాత రాసిందన్నట్టుగా ఆపరేషన్ తర్వాత శ్రీనివాస్ ఆరోగ్యం మెరుగుపడడానికి బదులు క్రమక్రమంగా క్షీణిస్తూ శరీరంపై నియంత్రణ కోల్పోయి కదళలేని స్థితిలో ఉన్నాడు. గత రెండు సంవత్సరాలుగా మంచానికే పరిమితమై లేవలేని పరిస్థితిలో ఉండడంతో కుటుంబ సభ్యులే అన్ని సపర్యాలు చేస్తున్నారు. శ్రీనివాస్ ఆరోగ్యం కోసం లక్షలు ఖర్చుపెట్టి ఆస్తుపాస్తులన్ని అమ్ముకున్నప్పటికి వైద్యానికి డబ్బులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తల్లిదండ్రులకు ఆసరాగా ఉండాల్సి న కొడుకు మంచానికి పరిమితం కావడంతో ఆ తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. చిన్నారులు సైతం తన నాన్నను బతికించుకోవాలని ఆశగా ఎదురు చూస్తూ మానవత్వం ఉన్న దాతల కోసం ఎదురుచూస్తున్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన శ్రీనివాస్ కు దాతలు ప్రభుత్వం సహాయ సహకారాలు అందించి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తుంది. సహాయం చేయాలనుకునేవారు 9652536615 కానీ, అకౌంట్ నెంబర్ 79046250360 ఐ.ఎఫ్.సి కోడ్ ఎస్‌బిఐ ఎన్ఓఆర్ఆర్‌డిసిజిబి తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ద్వారా ఆర్థిక సహాయం అందజేయాలని వేడుకుంటున్నారు.

# ఫిజియోథెరపి సెంటర్‌ను తనిఖీ చేసిన డిప్యూటి డిఎంహెచ్ఓ డాక్టర్ చందు

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:



జమ్మికుంట పట్టణంలోని ఫిజియోథెరపి సెంటర్ ను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాల మేరకు హుజురాబాద్ డిప్యూటి డిఎంహెచ్ఓ డాక్టర్ చందు తన బృందంతో కలిసి తనిఖీ చేశారు. జమ్మికుంట పట్టణం లో ఒక ఫిజియోథెరపి సెంటర్‌వారు రిజిస్ట్రేషన్ కోసం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి అప్లై చేసుకోవడం జరిగిందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాల మేరకు హుజురాబాద్ డిప్యూటి డిఎంహెచ్‌వో డాక్టర్ చందు ఫిజియోథెరపి సెంటర్ ను తనిఖీ చేయడం జరిగింది. తనిఖీలో భాగంగా డిఆర్‌ఏ ఆక్ట్ ప్రకారం ఫిజియోథెరపి సెంటర్ లో ఉన్న సౌకర్యాలను పరిశీలించడం జరిగింది. ఇట్టి నివేదికను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి పంపడం జరుగుతుందని తెలిపారు. హుజురాబాద్ డివిజన్ లోని ప్రైవేట్ హాస్పిటల్ లు రిజిస్ట్రేషన్ లేకుండా ఒకవేళ నడిపిస్తే డిఆర్‌ఏ చట్టం ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మహోన్నత పటేల్, జిల్లా హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.